
కడుపు నిండా అన్నం పెట్టిన అమ్మ
మన నుండి ఏమీ ఆశించదు
కానీ
ప్రేమగా కాస్త అమ్మ అని పిలిస్తే
చాలు
ఆ పిలుపుకు కోటి జన్మలు
తరించినట్టు మురిసిపోతుంది
అసలు ఆ పిలుపు కోసమే అల్లాడి
పోతుంది అమ్మ.


నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 24 సంచిక : 40 మంగళవారం, నవంబర్ 04, 2025 , పేజీలు - 12 వెల : 2/-


# దూసుకొచ్చిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్ -ప్రమాదంలో 24 మంది మృతి**

**పులువురికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



రంగారెడ్డి,నవంబర్ 03: రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమా దంలో 24 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రం గా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహా వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 మిగతా2లో...



## రాజకీయ దురుద్దేశంతోనే

# ఎస్ఎల్‌బిసి పడవు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

నాగర్‌కర్నూల్,నవంబర్3: రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని మిగతా2లో...

## పేదలపై బుల్‌డోజర్లు

# అడ్డుకుందాం

**కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ**

**జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి**

**రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే**

**బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శ**



హైదరాబాద్,నవంబరు3: పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్లు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. మిగతా2లో...



## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

రంగారెడ్డి, నవంబర్ 03: చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో...

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

**- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు**



హైదరాబాద్,నవంబరు 3: జూబ్లీ హిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్‌లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా మిగతా2లో...

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ

# సంతాపం

**మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన**



న్యూఢిల్లీ, నవంబర్ 03: తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## శీతాకాలం అతిథులకు

# పులికాట్ ఆహ్వానం

- ఫ్లెమింగో పక్షుల రాకపై పవన్ పోస్ట్
- ఫ్లెమింగోల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి,నవంబర్ 03: పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహం స అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో మిగతా2లో...

## చేవెళ్ల ప్రమాదంలో

# ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,నవంబరు3: చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవు తుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు మిగతా2లో...

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

## బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**న్యూఢిల్లీ, నవంబర్ 03:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్



లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడవ్వు

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిప్లలెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷-లలైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్‌బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు.

# ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# శీతాకాలం అతిథులకు పులికాట్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుఫానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశర చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

**● తేమ పేరుతో మోసం చేస్తున్నారు ● జిల్లా పర్యటనలో కవిత విమర్శలు**

**ఆదిలాబాద్,నవంబర్3:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.



సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు.మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయ కులు ఘన స్వాగతం పలికారు.

# ప్రజాపాలన అంటే విద్యార్థులు ఇంటివద్దనా!

- విద్యార్థుల చదువులు రోడ్డున పడేసిన రేవంత్ రెడ్డి
- లక్షలాది మంది విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం
- వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్




**చర్చ :- కరీంనగర్** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యార్థుల చదువులను రోడ్డున పడేసిందని, ప్రజాపాలన అంటే విద్యార్థులు ఇంటి వద్ద,కళాశాలలకు తాళాలు ఉండడమా అని? కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ఫీజు బకాయిలపై ఇచ్చిన మాట తప్పారని, రాష్ట్రంలో అందాల పోటీలకు ఉన్న నిధులు ఫీజు బకాయిలకు ఎందుకు లేవు అని? సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిల కోసం కళాశాలలు బంద్ చేసే పరిస్థితి వచ్చిందని రెండు రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కరీంనగర్ లోని స్థానిక తెలంగాణ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విన్నుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో విద్యార్థులు ఉండాల్సిన కళాశాలలు మూసిఉన్నాయి,తరగతుల్లో ఉండాల్సిన విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితికి కారణం సీఎం రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చాక వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్త ఉన్న ఫీజు బకాయిలు ఎందుకు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలని, గతంలో కళాశాలల వారు బంద్ చేస్తే దసరా దీపావళి లోపు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మాట తప్పి కేవలం 300 కోట్లు విడుదల చేశారని, నేటి నుండి కళాశాలలు బంద్ చేస్తామని యాజమాన్యాలు ప్రకటించి పది రోజులు గడుస్తున్న ప్రభుత్వం వారితో చర్చించకుండా వారికి బకాయిలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందని, ప్రైవేట్ యాజమాన్యాలకు ఇవ్వాల్సిన బాకాయలు ఇవ్వమంటే ఇవ్వకుండా పెండింగ్ బకాయిలు ఇవ్వమన్నందుకు విజిలెన్స్ తనిఖీల పేరిట ప్రభుత్వం బెదిరింపులు చేయడం సిగ్గుచేటని, ఫీజు బకాయిని విడుదల చేసిన తర్వాతనే విజిలెన్స్ తనిఖీలు నిర్వహించాలని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన 8000 వేల కోట్ల ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని, ఫీజు బకాయిల విడుదల లేక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు అప్పులు చేసి మరి ఫీజులు కట్టే పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలకు, మంత్రులు హెలికాప్టర్లో తిరగడానికి, పక్క రాష్ట్రాల్లో పత్రిక ప్రకటనలు ఇవ్వడానికి ఉన్న నిధులు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి నిధులు ఇవ్వకుండా నేడు కళాశాలలు బంద్ చేసే పరిస్థితి ప్రభుత్వమే తీసుకొచ్చిందని, కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు పూర్తిగా ఆటంకం కలుగుతుందని, కనీసం ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టకుండా ఫీజు బకాయిల విడుదలలో నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు నేడు రాష్ట్రంలో ఫీజు బకాయిల విడుదల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటు ప్రైవేట్ కళాశాలలు సైతం ఫీజు బకాయిల విడుదల లేక కళాశాలల నిర్వహణ చేయలేక, సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో యాజమాన్యాలు ఉన్నాయని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయించడంలో వైఫల్యం చెందడానీ, విద్యార్థుల చదువులకు ఆటంకాలు లేకుండాప్రభు త్వం వెంటనే కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి బంద్ విరమింపజేసి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని, కళాశాలల బంద్ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలసి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం వెంటనే మొత్తం ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేనిపక్షంలో రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి రామారాపూ వెంకటేష్,మచ్చ రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ మామిడిపల్లి హేమంత్,కనకం సాగర్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి,బొల్లి సాయికృష్ణ,విష్ణు,రాజేష్,అవినాష్ పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష



**చర్చ ,గోదావరిఖని (నవంబర్ 03).** రామగుండం ట్రాఫిక్ సి.ఐ .బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖిలు చేపట్టగా దొరికిన పదిహేను మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా పదమూడు మందికి ఇరవై ఏడు వేల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు సి.ఐ బి.రాజేశ్వర్ రావు తెలిపారు.

# మైక్రో బ్రూవరీస్ పాలసీని రద్దు చేయాలంటూ

- బిజెపి నేతల డిమాండ్



**చర్చ,గోదావరిఖని (నవంబర్ 03):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైక్రో బ్రూవరీస్ పాలసీ పేరుతో అన్ని కార్పొరేషన్లలో రెస్టారెంట్లు, హోటల్లు, పర్యాటక ప్రాంతాల్లో విచ్చలవిడిగా బీర్ల తయారీని ప్రోత్సహిస్తూ, యువతను మత్తుకు బానిసలుగా తయారు చేసే మైక్రో బ్రూవరీస్ పాలసీ రద్దు చేయాలంటూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామగుండం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కి వినతి పత్రం అందేశారు.ఈ సందర్భంగా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మాదరబోయిన రాకేష్ మాట్లాడుతూ గతంలో 2015లో మైక్రో బ్రూవరీస్ పాలసీని కేవలం జిహెచ్ఎంసి పరిధిలో పరిమితం చేయగా ఇప్పుడు రేవంత్ సర్కార్ తెలంగాణలోని అన్ని కార్పొరేషన్లలో బీర్ల తయారీకి నోటిఫికేషన్ ఇవ్వడం వలన యువత మత్తుకు బానిసలుగా మారుతారని అన్నారు.వెంటనే మైక్రో బ్రూవరీస్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి. సంజీవ్ కుమార్, బిజెపి నాయకులు మచ్చ విశ్వాస్, కొత్త వడ్ల ఆకాష్ గౌడ్, కాంపెల్లి రఘు,గడ్డం శివ, ఉప్పుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని హుజురాబాద్ కు తరలించాలి

- హుజురాబాద్ ఆసుపత్రి నెలకొన్న సమస్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిష్కరించారు
- రూ. 1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి 15 రకాల వైద్య పరికరాలను కేంద్రమంత్రి బండి సంజయ్ అందించారు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి





**చర్చ :- కరీంనగర్** హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆ దిశగా తగిన చర్యలు చేపట్టారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రోజున హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక బిజెపి శ్రేణులతో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నీ బిజెపి ఆధ్వర్యంలో సందర్శించిన సమయంలో ఇక్కడి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను వైద్యులు తెలియజేశారని, ఆ సమస్యలను బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నేడు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఒక కోటి 50 లక్షలు సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల అవసరమైన వైద్య పరికరాలను , సామాగ్రిని అందించారని తెలిపారు. సోమవారం రోజున హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక బిజెపి శ్రేణులతో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి హుజురాబాద్ బిజెపి పక్షాన ధన్యవా దాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఇక్కడి ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ముఖ్యమైందని , అలాంటి ఆసుపత్రి అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రస్తుతం మెడికల్ కళాశాలకు కేటాయించి నందున, అక్కడి ఆసుపత్రిని హుజురాబాద్ కు తరలించడానికి చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంతానికి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తరలిస్తే హుజురాబాద్ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ మీదుగా వెళుతున్న నేషనల్ హైవే ప్రయాణికులకు కూడా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇక్కడి ప్రాంతంలోని పేద మధ్యతరగతి ప్రజల ను దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సేవలు అందించడానికి , రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నీ హుజురాబాద్ కు తరలించే విషయంలో కూడా ఆలోచన చేసి , ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ళ వెంకట్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ బిజెపి సీనియర్ నాయకులు యాంసాని శశిధర్ సబ్బని రమేష్ యాళ్ల సంజీవ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కొండాల్ రెడ్డి కొలిపాక వెంకటేష్ మహిళ మోర్చా అధ్యక్షురాలు వొడ్నాల చంద్రిక పల్లె వీరయ్య తాళ్లపల్లి దేవేంద్ర తాళ్లపల్లి హరీష్ తూర్పాటి రాజశకర్ పర్థం విజయ్ బాబర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభల విజయవంతం చేయండి



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభల విజయవంతంకై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు వద్ద సోమవారం కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కె. పుల్లయ్య మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిఎల్‌సి జిల్లా అధ్యక్షులు ఎస్. ఉపేందర్, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణయ్య, శ్రీను, వీరమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ప్రజావాణి’ దరఖాస్తులను పరిష్కరించాలి





**చర్చ :- కరీంనగర్** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ , డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు.తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

# ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ విజయోత్సవ సంబురాలు

- బిజెపి ఆద్వర్యంలో



**చర్చ ,గోదావరిఖని (నవంబర్ 03):** నిన్న ముంబైలో జరిగిన ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్%-%2025 ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి కందుల .సంధ్యారాణి ఆధ్వర్యంలో విజయో త్సవ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ భారత జట్టు విజయం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు, అద్యాపకులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.భారత మహిళా జట్టు ప్రదర్శన దేశానికే గర్వకారణమని కొనియాడారు. ఈ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదని ప్రతి మహిళలో ఉన్న ప్రతిభకు ప్రతీక అన్నారు. సాహసంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా మహిళలు అగ్రస్థానంలో నిలవగలరని ఈ విజయం నిరూపించిందని సంధ్యారాణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,జక్కుల పద్మ, జక్కని బాల కిషన్ , శిలారపు కళ్యాణ్ ,ఉమర్,మంత్రి సురేష్ మరియు కాలేజీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

- పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు గారు





**చర్చ ,పెద్దపల్లి (నవంబర్ 03):**కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో పాండవులగుట్ట పై నూతనంగా నిర్మించిన శ్రీ.ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీ.ఎం చింతల.శ్రీనివాస్



**చర్చ, సత్తుపల్లి:** నూతనంగా ఏర్పాటు చేసిన సత్తుపల్లి సింగరేణి ఏరియాకు ఎనికైనా జనరల్ మేనేజర్ చింతల.శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.నూతనంగా ఏర్పాటైన ఏరియాకు తమ సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి స్పందిస్తూ తమ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం జి.ఎం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సింగరేణి ప్రభావిత ప్రజలకు సంస్థ సహాయ సహకారాలు అందించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.ఎంతో పాటు జే.వి.ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద, డి.వైస్.ఎస్.సి రవికుమార్,సంక్షేమ అధికారి దేవదాసు ఉన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: సీపీ శ్రీ. గౌష్ ఆలం ఐపిఎస్




**కరీంనగర్:**మహిళలు, యువతులు, బాలికల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆకతాయిలు లేదా ఇతర వేధింపుల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఏ మాత్రం భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా పోలీస్ కమిషనర్ (సీపీ) శ్రీ గౌష్ ఆలం స్పష్టం చేశారు.జిల్లాలో మహిళల భద్రత కోసం షీటీమ్స్ తో పాటు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నిర్భయంగా ఫిర్యాదు చేయండి:విద్యార్థినులు లేదా మహిళలు ఎవరైనా అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హామీ ఇచ్చారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, పని చేసే ప్రదేశాలలో వేధింపులు ఎదురైనా, లేదా బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపుల కు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులను ఆశ్రయించాలని, వారికి సత్వర న్యాయం చేకూరుస్తామని పేర్కొన్నారు.అవగాహన కార్యక్రమాలు %–% చర్యలు:అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా 42 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు హుజరాబాద్ సబ్ డివిజన్లలో షీ టీమ్ స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, వీడియోల ద్వారా షీ టీమ్ మరియు 'టి సేఫ్' యాప్ గురించి విద్యార్థులకు మరింత చేరువయ్యేలా అవగాహన కల్పించారు.ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగంలో మహిళలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించాలని సీపీ సూచించారు.అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలు (అక్టోబర్ మాసం):క్రిమినల్ కేసులు నమోదు: 8పెట్టీ కేసులు నమోదు: 2కౌన్సిలింగ్: 13 మంది వ్యక్తులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.నిఘా %ఒ% పట్టుబడినవారు: 70 హాట్‌స్పాట్‌లలో నిఘా ఉంచి, 38 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించారు.సంప్రదించవలసిన మార్గాలు:నేరుగా పోలీసులను సంప్రదించలేని వారు తమ వివరాలు గోప్యంగా ఉంచబడేలా డయల్ 100 కు లేదా 8712670759 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించవచ్చు.ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు భద్రత కోసం %u. ౹ూఖీజు-ూ్రా% ను తప్పక వినియోగించుకోవాలని సీపీ సూచించారు. అమ్మాయిలను ఎలాంటి ఇబ్బందికి గురి చేసినా కఠిన చర్యలు తప్పవని సీపీ గౌష్ ఆలం గారు హెచ్చరించారు

# ఈనెల 16 న ఆర్యవైశ్యుల వనసమారాధన

**- సామూహిక సత్యదేవుని వ్రతాలు**



**చర్చ, సత్తుపల్లి:** కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా వేంసూరు మండల ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 న వన సమారాధన వేడుక నిర్వహించనున్నట్లు ఆర్య వైశు ్యలసంఘం పెద్దలు సోమవారం తెలిపారు.మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల షిర్డీ సాయిబాబా దేవాలయ ఆవరణలోని మంటపంలో మండల ఆర్యవైశ్యులసంఘం ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఆర్యవైశ్యుల సమావేశంలో పలు నిర్ణయాలు చేశారు.వన సమారాధన మర్లపాడు గ్రామంలో నిర్వహించాలని,అదే రోజు ఉదయం సామూహిక సత్యదేవుని వ్రతం నిర్వహించాలని నిర్ణయించారు.వివరాలకు నిర్వాహకులైన మండల అధ్యక్షులు నడిపల్లి వాసుదేవరావు (చిన్నబుజ్జి),ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు లకు చెందిన ఈ **9989113810, 9849778251** ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో:మాజీ అధ్యక్షులు కొణిజర్ల వెంకటేశ్వరరావు(వెంకన్న బాబు),మాజీ అధ్యక్షులు నడిపల్లి సతీష్,మర్లపాడు మాజీ అధ్యక్షులు యశోద హరి రామకృష్ణ,కొత్తా రామారావు,నడిపల్లి అనీల్ కుమార్,నడిపల్లి పురుషోత్తం, నాళ్ల రామకృష్ణ,తూనుగుంట్ల రమేష్,దారా వాసుదేవరావు,పసుమర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి భవన్ లో గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రెస్ మీట్

**- కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం- మిరియాల రంగయ్యా**

**చర్చ,సింగరేణి,కొత్తగూడెం.** సోమవారం ఉదయం శేషగిరిభవన్ లో గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సమావేశం లో అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ పెండింగ్ లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని అన్నారు,అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకు ండా యాజమాన్యం కాలయాపన చేస్తుంది అని మండిపడ్డారు, మరియు రీజియన్ లో ఉన్న వికె కోల్ మైన్ లో సింగరేణి కార్మికులచే తియ్యాలి అని తెలిపారు,అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని మరియు సి ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ 6న అన్ని మైన్స్ మరి యు డిపార్ట్మెంట్స్ వద్ద నిరసన కార్యక్రమలు,మరియు 8న జీఏం




కార్యాలయాల వద్ద భారీ ధర్నాలు కార్యక్రమాలు విజయవంతం చెయ్యాలని కార్మికులను కోరారు,అదేవిధంగా సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చ్ ప్రతి కార్మికుడికి 200వందల గజలస్థలం తో పాటు 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు,డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగులు కల్పించాలని,మరియు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మాస్టర్లు చెయ్యాలని నిబంధన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన దగ్గరనుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించం అని రానున్నరోజుల్లో కూడా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కావున కార్మికులు గమనించాలని అన్నారు,ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు,కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి ప్రెసిడెంట్ క్రిస్టోఫర్,సహాయ కార్యదర్శి రాము, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, హుమాయూన్, లక్ష్మీనారాయణ,బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే జారె

**- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం**

**- కార్మికుడిలా, సెలూన్ షాప్‌లో వర్కర్‌గా మారిన జారె**












**చర్చ, అశ్వారావుపేట:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో ఊపుని తీసుకురావడంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో ఆయన ప్రజల మధ్య విస్తృతంగా పర్యటించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం సమగ్రమైన ప్రచారాన్ని చేపట్టారు. ప్రతీ కాలనీ, ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో క్షణక్షణం మమేకమవుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత పదకొండు నెలలుగా అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజన విధానాలు గురించి వివరించారు. ముఖ్యంగా గ్రుహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బియ్యం పంపిణీ వంటి పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరుతున్న తీరు గురించి వివరించారు. ప్రచార యాత్రలో జారే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల మమకారం కలిగిన వారు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హదయాలను తాకుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం ఈ ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా విశ్వాసానికి ప్రతిబింబం కానుంది అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ప్రజల అభీష్టం కాంగ్రెస్ వైపు ఉందని ప్రతి ప్రాంతంలో కనబడుతోంది. జూబ్లీహిల్స్ అభివద్ధి కోసం, ప్రజల భవిష్యత్తు కోసం నవీన్ యాదవ్ ని గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉన్నది ప్రజల కోసమే పనిచేస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే సెలూన్ షాప్ లో పని చేస్తూ, బండి వద్ద టిఫిన్ వేస్తూ, తాపీ కార్మికుడిలా, ప్రతిఇంటికి వెళ్లి ప్రతిఒక్కరిని పలకరిస్తూ ప్రజల్లో మనిషిలా కలిసిపోయారు. అందరు కాంగ్రెస్ పార్టీని ఆధారించాలని అభివద్ధికి పట్టం కట్టాలని నవీన్ యాదవ్ ని జూబ్లీహిల్స్ ప్రజల తరపున అసెంబ్లీకి పంపే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

# చేప పిల్లలను లక్ష్యం మేర పెంచేందుకు సకాలంలో చెరువుల్లో వదలాలి" మంత్రి వాకాటి శ్రీహరి






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** రాష్ట్రవ్యాప్తంగా చేపల ఉత్పత్తి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో సోమవారం హైదరాబాద్ నుండి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకాటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించామని, ఇందుకోసం రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించామని తెలిపారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలు టెండర్ ప్రక్రియ పూర్తయిన జిల్లాల్లో చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మాంసాహా రంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు చేపల ప్రోటీన్ విలువ, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారుఈ వీడియో కాన్ఫరెన్స్కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను సకాలంలో వదులుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని, మిగిలిన చెరువుల్లో నీటి లభ్యతను పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని చేప పిల్లల వదలికకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల పెంపకాన్ని పర్యవేక్షించేందుకు మరియు లబ్ధిదారుల వివరాలను నమోదు చేసేందుకు "టీ మత్స్య మొబైల్ యాప్" పై ఇప్పటికే అవగాహన కల్పించామని, ప్రతి లబ్ధిదారు ఇందులో తమ వివరాలను నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా మత్స్యశాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల స్థాయి రైతు సదస్సు



**- పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు**



**కాల్వ శ్రీరాంపూర్ మండలం** కూనారం గ్రామంలో రైతువేదిక ప్రాంగణంలో సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి రైతు అవగాహన సదస్సుకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు హాజరయ్యారు.రైతులకు అవగాహన కల్పిచేందుకు సదస్సు లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, పిండివంటలు, పంట పిచికారీ మందుల స్టాళ్లకు అదికారులతో కలిసి సందర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజవేన సదయ్య మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక

**- విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి కలెక్టర్ జితేష్.వి.పాటిల్**

**- కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ కార్యక్రమం ఘనంగా**









**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ సూచించారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో నూతన ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్ కోట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు, ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావంతో సేవ చేయాలి" అని అన్నారు. సమాజ ఆరోగ్య భవిష్యత్తు వైద్యుల చేతుల్లో ఉందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి కర్తవ్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. "క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత ౹ ఇవే మీ వృత్తి విలువలు కావాలి. వైద్యునిగా సమాజానికి చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులకు గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ౹ ఇది నైతికత, సేవ, నిబద్ధతకు ప్రతీక" అని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా 150 మంది నూతన వైద్య విద్యార్థులకు తెల్లకోటులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. శ్రీహరి రావు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రాధామోహన్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం. ఐ.పి.యస్**



**చర్చ :- కరీంనగర్.** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికా రుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారుఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

# వ్యాపార విస్తరణ లో భాగంగా మరో జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం

**- జవహర్ లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ తో ఒప్పందం**

**- సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధనకు మరో ముందడుగు**

**- సింగరేణి ప్రాంతంలో ఓబీ, ఫ్లైయాష్ లోని రేర్ ఎర్త్ ఎలిమింట్ల వెతికితీతకు పరిశోధన**

**- దేశ, విదేశాల్లోని కీలక ఖనిజ వ్యాపారాల పరిశోధనలకు పరస్పర సహకారంతో ముందుకు**



**చర్చ,గోదావరిఖని (నవంబర్ 03)**
సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణలో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోంది. సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ జవహర్ లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) శ్రీ కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఒప్పందాలపై పలు విషయాలను ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. సింగరేణి సంస్థ పెద్ద ఎత్తున దేశ, విదేశాల్లో వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టేందుకు నిర్ణయించిందని తెలిపారు.వీటిలో కీలకంగా ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పైన ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఒప్పందం కుదుర్చుకున్న జె ఎన్ ఏ ఆర్ డి డి సి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశ, విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్ లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటామన్నారు.భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి , శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. సింగరేణి తో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సింగరేణికి మైనింగ్ లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీ.ఎం చింతల.శ్రీనివాస్



**చర్చ, సత్తుపల్లి:** నూతనంగా ఏర్పాటు చేసిన సత్తుపల్లి సింగరేణి ఏరియాకు ఎనికైనా జనరల్ మేనేజర్ చింతల.శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.నూతనంగా ఏర్పాటైన ఏరియాకు తమ సహకారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి స్పందిస్తూ తమ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం జి.ఎం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సింగరేణి ప్రభావిత ప్రజలకు సంస్థ సహాయ సహకారాలు అందించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.ఎంతో పాటు జే.వి.ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద, డి.వైస్.ఎస్.సి రవికుమార్,సంక్షేమ అధికారి దేవదాసు ఉన్నారు.

# నువ్వు దొంగలించిన భవనాన్ని మా వాళ్లు గుంజుకున్నారు తప్పేముంది' - పోదేం వీరయ్య

**- కాంగ్రెస్ పార్టీ భవనం ఆక్రమణపై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై విమర్శలు**



**చర్చ, మణుగూరు:** మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుడు పోదేం వీరయ్య మండిపడ్డారు. "నువ్వు దొంగలించిన భవనాన్ని మా వాళ్లు గుంజుకున్నారు... దాంతో తప్పేముంది?" అని ఆయన ప్రశ్నించారు.2018లో కాంతారావు గెలిచిన తర్వాత కట్టిన భవనాన్ని ఆయన స్వాధీనం చేసుకున్న విషయం రాష్ట్ర ప్రజలకు, రాజకీయ నేతలకు తెలిసిందేనని వీరయ్య వ్యాఖ్యానించారు. "గెలిచిన పార్టీ భవనాలు వేరే పార్టీకి మార్చుకోవడం ప్రజాస్వామ్య పద్ధతా? కాంగ్రెస్ పార్టీ భవనాన్ని వ్యక్తిగత సొంతంగా మార్చుకోవడం తప్పు కాదా?" అని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ కార్యకర్తలను 'గుండాలు'గా వ్యాఖ్యానించడం తీవ్రంగా తప్పుపట్టారు. "కాంతారావు ఈ స్థాయికి చేరింది కాంగ్రెస్ పార్టీ వల్లే. ఇప్పుడు అదే పార్టీ కార్యకర్తలను గుండాలు అని పిలవడం తగదు. పార్టీకి కట్టుబడి ఉన్న నేతలను అవమానించడం రాజకీయ సంస్కృతికి విరుద్ధం" అని హెచ్చరించారు.వీరయ్య మరోసారి గుర్తుచేస్తూ, "గతంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మణుగూరుకు రాగా పోలీసులతో ఆ ప్రాంతానికి వెళ్ళనివ్వలేదు. ఆ రోజులు కాంతారావుకు గుర్తులేవా? పార్టీకి ఇంద్రమ్మ భవనం ఇచ్చి తెలంగాణ భవనం చేసిన వ్యక్తి కాంతారావే కదా. ఇప్పుడు పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించడం ఎలా సమంజసం?" అని ప్రశ్నించారు.పార్టీ మారి కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆక్రమిస్తే పార్టీ నాయకత్వం నిశ్శబ్దంగా ఉండదని పోదేం వీరయ్య స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 03 :** ఆత్మకూరు(ఎం) మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సోమవారం మండలంలోని తుక్కపురంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు పోశారు. కానీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి 10 రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షంతో ధాన్యం రాశులు మొలకెత్తాయి. సోమవారం సిపిఎం నాయకులు కొనుగోలు కేంద్రాన్ని, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాదె ఎల్లయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు శ్రీశైలం, బీరయ్య, నగేశ్, వెంకన్న, ప్రేమలత, గోవిందమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

## అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..? అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది.



ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.

**బెర్రీలు, యాపిల్..**

అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.


**గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..**

అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.

**పియర్స్, కివి, అవకాడో..**

పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**కొవ్వు కరుగుతుంది**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు.

# చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి

**- నవంబర్ 20 నాటికి లక్ష్యం మేరకు చేప పిల్లల విడుదల పూర్తి చేయాలి వాకాటి శ్రీహరి**

**- మత్స్యశాఖ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన మంత్రి**



**చర్చ :- కరీంనగర్** చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి రిజర్వాయర్ కు నీటిపారుదల అధికారి, పంచాయతీ అధికారి, చెరువులకు ఎంపీడీవో మండల వ్యవసాయ అధికారి, కుంటలకు పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని అన్నారు.రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభి యోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మత్స్యశాఖ అధికారులు, పాల్గొన్నారు.

# డిజెలపై వినియోగం పై నిషేధాజ్ఞలు పొడగింపు

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ - గౌష్ ఆలం ఐపీఎస్.**

**- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ**

**- నెల 30 వరకు పొడగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.**



**చర్చ :- కరీంనగర్.** చిన్నపిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ అసౌకర్యం తో కూడిన డిజె ధ్వని వినియోగంపై నిషేదాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డిజె సౌండ్లను వినియోగిస్తున్న విషయం విదితమే. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏ ఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్ సెట్లు వినియోగించాలో పరిమితులున్నాయని, వాటికి లోబడి వినియోగించుకోవాలని, ముందస్తుగా అనుమతి పొందినట్లైతే వాటిని అనుసరించి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కమీషనర్ తెలియజేశారు.

# అనుమతి లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : అధికారులు స్పష్టం

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారుల సమీక్ష అక్రమ మట్టి త్రవ్వకాలకు చెక్**




**చర్చ:- అశ్వారావుపేట.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గనులు భూగర్భ శాఖ అధికారులు అక్రమ మట్టి త్రవ్వకాలు, రవాణాపై పట్టు బిగించారు. ఇటీవల అశ్వారావుపేట గ్రామ రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా మట్టి త్రవ్వకాలు జరిగినట్టు సమాచారం అందడంతో, జిల్లా గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు మరియు రాయల్టీ ఇన్స్పెక్టర్ జి. దినేష్ కుమార్, తహసీల్దారు అశ్వారావుపేట కలిసి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించారు.మట్టి త్రవ్వకాలపై స్థల పరిశీలనపరిశీలనలో త్రవ్వబడిన మట్టిని మండల స్థాయిలోని కొన్ని అభివృద్ధి పనుల కోసం సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే, అనుమతులు లేకుండా మట్టి త్రవ్వడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశ్వారావుపేట గారు మాట్లాడుతూ ఎవరైనా మైనింగ్ శాఖ అనుమతులు పొందకుండా మట్టిని తవ్వినా, తరలించినా, లేదా విక్రయించినా కఠిన చర్యలు తప్పవు. ఇలాంటి చర్యలను సహించం. ఇకపై ఎవరైనా మట్టిని అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.పట్టా భూముల విషయంలో కూడా హెచ్చరికలు జారీ చేశారుపట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు జరిగితే, ఆ పట్టాదారు పూర్తి బాధ్యత వహించాలి. అనుమతి లేకుండా తవ్వకాలు కొనసాగితే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి, పట్టా రద్దు చేసే చర్యలు తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు.అక్రమ త్రవ్వకాలకు చెక్జిల్లాలో ఇటీవల మట్టి, ఇసుక మరియు ఇటుక బట్టీల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖలు సమన్వయంగా చర్యలు తీసుకుంటున్నాయని సహాయ సంచాలకులు శ్రీ జి. దినేష్ కుమార్ తెలిపారు.జిల్లాలో పోలీస్, రెవెన్యూ %ూ% మైనింగ్ శాఖలు సమన్వయంగా పని చేస్తూ అక్రమ మట్టి త్రవ్వకాలు, అక్రమ ఇటుక బట్టీల నిర్వహణను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. ఇకపై ఏ రకమైన అక్రమ త్రవ్వకాలు జరగకుండా పర్యవేక్షణ మరింత కఠినంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నాలా సర్టిఫికేట్ తప్పనిసరిఇటుక బట్టీలకు సంబంధించి కూడా అధికారుల సూచనలు వెలువడ్డాయి.సహాయ సంచాలకులు దినేష్ కుమార్ తెలిపారు. ఇటుక బట్టీల నిర్వహణకు సంబంధించి రెవెన్యూ అధికారులు జారీ చేసే నాలా సర్టిఫికేట్ తప్పనిసరి. సర్టిఫికేట్ లేకుండా ఇటుక బట్టీ నడపడం చట్టవిరుద్ధం. సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ప్రజలకు హెచ్చరిక –చట్టపరమైన చర్యల బాటఇకపై ఎవరికైనా అక్రమ మట్టి త్రవ్వకాలు లేదా రవాణా విషయాలు గమనించినపుడు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మట్టి త్రవ్వకాలు కొనసాగితే, వెంటనే ఆ పనులను ఆపివేయడమే కాకుండా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో ఈ చర్యలు కొనసాగుతాయని సబంధిత శాఖ అధికారులు తెలిపారు.జిల్లా స్థాయిలో సమన్వయ బృందం సిద్ధంఅక్రమ మట్టి త్రవ్వకాలను నిరోధించేందుకు ప్రత్యేక జిల్లా సమన్వయ బృందం ఏర్పాటవుతోందని సమాచారం. ఈ బృందం తహసీల్దార్, మైనింగ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ స్థాయిలో పని చేస్తుంది. గ్రామ స్థాయిలో విల్లేజ్ రెవెన్యూ అధికారులు, పోలీస్ బీట్ కానిస్టేబుళ్లు కూడా ఈ బృందానికి సమాచారం అందించనున్నారు.అక్రమంగా మట్టి తవ్వడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది, వ్యవసాయ భూములు నాశనం అవుతాయి, స్థానిక రహదారులు దెబ్బతింటాయి అని అధికారులు గుర్తుచేశారు. అందుకే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వారు మళ్ళీ స్పష్టం చేశారు.ప్రజల సహకారం అవసరంప్రజలు కూడా అధికారులతో సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనుమతి లేకుండా మట్టి తవ్వుతున్న వారిని గమనించినపుడు వెంటనే రెవెన్యూ లేదా పోలీస్ శాఖలకు సమాచారం అందించాలని కోరారు.ఇది మన పర్యావరణానికి సంబంధించిన విషయం. ప్రభుత్వ అనుమతులు పొందిన వారు మాత్రమే మట్టి త్రవ్వకాలు చేపట్టాలి. లేకపోతే ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని అధికారులు తేల్చిచెప్పారు.

# బిహార్ ఎన్నికల్లో అత్యంత సంపన్న అభ్యర్థి- రూ.170 కోట్ల ఆస్తులు




**బిహార్ :** బిహార్అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అత్యంత సంపన్న అభ్యర్థి ఆస్తుల గురించి తెలిస్తే షాకవుతారు. ఆయన సతీమణి ఆస్తుల లెక్క తెలిస్తే తప్పక అవాక్కవుతారు. ఎన్నికల సంఘానికి అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లలోని ఆస్తిపాస్తుల సమాచార ంతో ఓ నివేదికను అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదలచేసింది. ఇంతకీ నవంబరు 6న తొలి విడత పోలింగ్ జరగనున్న 121 స్థానాల్లో ఎంతమంది అభ్యర్థులు మిలియనీర్లు అత్యంత సంపన్న అభ్యర్థి ఎవరు ఆయన ఆస్తి, సతీమణి ఆస్తి ఎంత స్థిర, చరాస్తుల విలువ ఎంత ఈ కథనంలో చూద్దాం.రూ.83.35 కోట్ల చరాస్తులు, రూ.86. 65 కోట్ల స్థిరాస్తులుబిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అత్యంత ధనిక అభ్యర్థి కుమార్ ప్రణయ్. ఈయన బీజేపీ తరఫున ముంగేర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. కుమార్ ప్రణయ్ మొత్తం ఆస్తుల విలువ రూ.170 కోట్లు. ఇందులో రూ.83.35 కోట్లు విలువైన నగదు, బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, ఇతర పెట్టుబడులు ఉన్నాయి. మరో రూ.86.65 కోట్లు విలువైన వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములు, భవనాలు ఉన్నాయి. ఒక చిన్న తరహా వ్యాపార గ్రూప్ వార్షిక టర్నోవర్ కంటే ఎక్కువ రేంజులోనే కుమార్ ప్రణయ్ ఆస్తులు ఉండటం విశేషం.సతీమణి ఆస్తి రూ.132 మాత్రమేకుమార్ ప్రణయ్ సతీమణికి ఆశ్చర్యకరంగా కేవలం రూ.132 విలువైన చరాస్తులే ఉన్నాయని ఏడీఆర్ వెల్లడించింది. గత ఐదేళ్ల వ్యవధిలో కుమార్ ప్రణయ్ ఆదాయంతో పాటు ఆస్తుల విలువ రెట్టింపు అయింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆయన వార్షిక ఆదాయం రూ.4.36 లక్షలు. 2024-25 నాటికి ఇది కాస్తా రూ.10.75 లక్షలకు పెరిగిపోయింది. అంటే ఐదేళ్లలోనే కుమార్ ప్రణయ్ వార్షిక ఆదాయం 146 శాతానికిపైగా పెరిగింది. కానీ ఆయన భార్య దగ్గర రూ.132 మాత్రమే ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ప్రస్తావించడం గమనార్హం.రూ.3.26 కోటురూ. 170 కోట్లు2020 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ముంగేర్ నుంచి కుమార్ ప్రణయ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈసారి కూడా బీజేపీ నుంచి టికెట్ దక్కించుకున్నారు. ఇప్పటికే ముంగేర్‌లో ఆర్థికంగా తిరుగులేని రేంజులో ఉన్న ఆయన, రాజకీయాల్లోనూ కొత్త ఎత్తులకు చేరుకున్నారని ఏడీఆర్ గణాంకాలతో స్పష్టమవుతోంది. ఏడీఆర్ తాజా నివేదిక ప్రకారం, తొలి విడత పోల్స్ జరగనున్న 121 స్థానాల్లో 1,303 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వీరిలో 519 మంది (40 శాతం మంది) మిలియనీర్లే. ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తుల విలువ రూ.3.26 కోట్లు. అయితే వీళ్లందరికీ అందనంత ఎత్తులో కుమార్ ప్రణయ్ ఉన్నారు. కొండంత సంపద ఉన్నా, కుమార్ ప్రణయ్‌కు అస్సలు నేర నేపథ్యం లేకపోవడం విశేషం. బిహార్ తొలి విడత పోల్స్‌లో పోటీ చేస్తున్న 30 శాతం మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. కానీ ప్రణయ్‌పై ఒక్క క్రిమినల్ కేసు కూడా నమోదు కాలేదు.

# పప్పు, తప్పు, అప్పు ఇండియా కూటమి నేతలపై యోగి సెటైర్లు



**పాట్నా:** బిహార్ లో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై విపక్ష 'ఇండియా' కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మహాత్మాగాంధీ మూడు కోతుల గురించి అందరికీ తెలిసే ఉంటుందని, ఇప్పుడు ఇండియా కూటమిలో మూడు ఉన్నాయని, అవి 'అప్పు, తప్పు, పప్పు' అని విమర్శించారు. పప్పు నిజం మాట్లాడరని, తప్పు నిజం చూడలేరని, అప్పు నిజం వినరని చెప్పారు. ఈ నేతలకు ఎన్డీయే ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కనపడదు, వినపడదు, దానిపై మాట్లాడరని సైటర్లు వేశారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్భంగాలో సోమవారంనాడు జరిగిన సభలో యోగి మాట్లాడారు.పేదలను పట్టించుకోలేదుకాంగ్రెస్ మద్దతుతో ఆర్జేడీ పాలన సాగించినప్పుడు పేదలను పట్టించుకోలేదని, రేషన్, ప్రభుత్వ స్కీములు దక్కనీయలేదని అన్నారు. 2005కు ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో పేద ప్రజలు జబ్బు పడితే కనీస వైద్య సౌకర్యాలు లేక ప్రాణాలు కోల్పోయే వారని తెలిపారు.కాంగ్రెస్ విధానాల వల్లే కశ్మీర్ వివాదాస్పద ప్రాంతమైందని, ఈరోజు ప్రధాని మోదీ, అమిత్‌షాలు ఉగ్రవాదం నుంచి కశ్మీర్‌కు విముక్తి కలిగించారని చెప్పారు. హిందువులు కశ్మీర్‌ను విడిచివెళ్లడానికి కాంగ్రెస్ చేసిన పాపమే కారణమని 27 ఏళ్ల తర్వాత కశ్మీర్ వెళ్లిన ఒక నటుడు చెప్పినట్టు తాను విన్నానని, ఇప్పుడు మిథిల, బిహార్ ప్రజలు అక్కడ ప్రశాంతంగా జీవిస్తున్నారని యోగి చెప్పారు. విపక్ష పార్టీలు రాముడికి వ్యతిరేకులని, హిందూ విశ్వాసా లను గౌరవించరని తప్పుపట్టారు. రాముడు, జానకి మాత ఉనికినే కాంగ్రెస్ ప్రశ్నించిందని, దీనిపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ కూడా దాఖలు చేశారని చెప్పారు.ఆర్జేడీ హయాంలో బిహార్‌లో 70 మందికి పైగా ఊచకపోతకు గురయ్యారని, కులాలపై కులాలను ఉసిగొల్పడం, వర్తకుల్లో అభద్రతాభావం నెలకొల్పడం, తుపాకులు, పిస్తోళ్లు చూపించి శాంతి భద్రతలను ధ్వంసం చేయడం వంటివి చోటుచేసుకున్నాయని చెప్పారు. కుల ప్రాతిపదికపై ప్రజలను విడకొట్టి జాతీయ భద్రతను బలహీనపరచడమే ఈ పార్టీల లక్ష్యమని విమర్శించారు.

# నవంబర్ 14 రాహుల్ లాలూ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్




**బిహార్ :** మహాగఠ్‌బంధన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా. నవంబర్ 14న బిహార్‌లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు. నాయకత్వలేమితో పాటు విధానపర నిర్ణయాలు తీసుకోవడంలో క్లారిటీ లేదని దుయ్యబట్టారు. ఎన్డీఏ ఐక్యంగా ఉందన్న ఆయన, కూటమిని మహాభారతంలోని పంచ పాండవులతో పోల్చారు. బిహార్‌లో సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు.'సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్య వరకూ వందే భారత్ రైలును ప్రారంభిస్తాం. అప్పుడు అయోధ్యకు వచ్చేవారు సీతామఢికి కూడా వస్తారు. తద్వారా బిహార్ పర్యాటకానికి చాలా లాభం కలుగుతుంది. పునౌర ధామ్ బాగా అభివృద్ధి చెందడానికి కారణంగా అవుతుంది. బిహార్ ఎన్నికలు ముగిశాక ఏం అవుతుందో తెలుసా. నా మాటలు గురుపెట్టుకోండి. నవంబర్ 14న 12గంటలకు బ్యాలెట్ బాక్స్‌లు తెరుస్తారు. 1గంటలకు వరకూ లాలు ప్రసాద్, రాహుల్‌గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకపోతాయి. బిహార్?లో ఎన్డీఏ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. మహాగఠ్‌బంధన్‌కు నాయకత్వంతో పాటు విధానపర నిర్ణయాల్లో క్లారిటీ లేదు. వారికి కనీసం ఏ స్థానంలో ఎవరు పోటీ చేస్తున్నారో కూడా తెలియదు. మరోవైపు ఎన్డీఏలోని ఐదు పార్టీలు పంచ పాండవుల్లా ఐక్యంగా ఉన్నారు. కలిసికట్టుగా బిహార్?లోని 243 స్థానాల్లో పోటీ చేస్తున్నాం."-అమిత్ షా, కేంద్ర హోంమంత్రిబిహార్‌లో వరదలను అరికట్టేందుకు 11వేల కోట్లతో పనులు చేపట్టామని అమిత్ షా తెలిపారు. సోనబర్షా నాన్‌పుర్‌లో 505 కోట్లతో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని వివరించారు. మిథిలాంచల్‌కు నాలెడ్జ్ హబ్ వస్తుందన్నారు. డిఫెన్స్ కారిడాంతోపాటు బిహార్ లోని పలు జిల్లాల్లో పరిశ్రమలు నిర్మిస్తామని షా పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ పాలనలో బిహార్ మొత్తం కుంభకోణాలతో నిండి పోయిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, నీతీశ్‌కుమార్ నేతృత్వంలో మాత్రమే బిహార్ అభివృద్ధి చెందుతోందని అమిత్ షా వెల్లడించారు.

# ఏ ప్రధాని కూడా ఇలాంటి పదాలు వాడటం వినలేదు



**బిహార్** ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన తుపాకీ వ్యాఖ్యలపై ఆర్?జేడీ నేత, ప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తనను సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అంగీకరించలేదని, ఆ పార్టీ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరి? పేరును ప్రకటించేలా చేసిందని ప్రధాని మోదీ చెప్పడంపై మండిపడ్డారు. ఒక ప్రధానమంత్రి అలాంటి పదాలు వాడటం తాను ఎప్పుడూ వినలేదని ఆయన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'ప్రధాని వ్యాఖ్యలపై నేను చెప్పడానికి ఏం లేదు. గతంలో ఏ ప్రధాని కూడా అలాంటి పదాలు వాడటం నేను ఎప్పుడూ వినలేదు. ఇది ఆయన ఆలోచనా విధానాన్ని చూపిస్తుంది. ప్రధాని గుజరాత్‌కు వెళ్లినప్పుడల్లా ఐటీ ఫ్యాక్టరీలు, సెమీకండక్టర్ యూనిట్లు, డేటా సెంటర్ల గురించి మాట్లాడుతారు. కానీ ఆయన బిహార్‌కు వచ్చినప్పుడు, ఆయన నాటు తుపాకీల గురించి మాట్లాడుతారు. బహుశా ఆయన ఇతరులను ఎన్?డీఏ చేరేలా చేయడానికి తుపాకులు గురిపెట్టి ఉండొచ్చు. నేను దానిపై వ్యాఖ్యనించదలచుకోలేదు' అని తేజస్వీ యాదవ్ అన్నారు.ఇక బిహార్?లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తేజస్వీ యాదవ్ పునరుద్ఘాటించారు. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయని, 18న ప్రభుత్వం కొలువు దీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆరోజు ప్రమాణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి బిహార్‌ను సందర్శిస్తున్నారని, పరిస్థితిని గమనించాలని అన్నారు. నేరం జరగకుండా ఒక్కరోజు కూడా గడవటం లేదని ఆరోపించారు. కానీ మహాగఠ్‌బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక మార్పు వస్తుందని తెలిపారు. కులమతాలతో సంబంధం లేకుండా ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు నేరస్థులందరినీ జైళ్లకు పంపిస్తామని పేర్కొన్నారు. సాధ్యమైనంత కఠిన చర్యలు వారిపై తీసుకుంటామని హామి ఇచ్చారు.ఆదివారం బిహార్‌లో జరిగి ప్రచార కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ విపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్న ఆర్‌జేడీ, కాంగ్రెస్ మధ్య సంబంధాలు సవ్యంగా లేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్?జేడీ వ్యక్తులు ఆ పార్టీ తలపై తుపాకీ ఎక్కుపెట్టి తేజస్వీ పేరు ప్రకటించేలా చేశారని విమర్శించారు. రెండు పార్టీల మధ్య విపరీతమైన ద్వేషం ఉందని, ఫలితాల తర్వాత ఒకరి తలలొకరు పగలగొట్టుకుంటారని పేర్కొన్నారు. జంగిల్‌రాజ్‌ను బిహార్ ప్రజలు మరిచిపోలేదని, ఎన్?డీఏ సుపరిపాలనకే వారు ఓటు వేస్తారని అన్నారు. ఈ సభల్లో బిహార్ ఎన్నికల్లో అధికార ఎన్?డీఏ ప్రభుత్వం రికార్డు స్థాయి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ తేజస్వీ యాదవ్‌మండిపడ్డారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం 20 మంది మృతి, 300 మందికి గాయాలు



**ఆఫ్ఘనిస్తాన్:** రాత్రి ఆఫ్ఘనిస్తాన్‌లో 6.3 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దాదాపు 20 మంది మృతి చెందగా, 300 మందికి పైగా గాయపడ్డారు. భూకంపం ధాటికి మజార్-ఇ-షరీఫ్ దెబ్బతింది.ప్రకారం, పవిత్ర మందిరం సమీపంలో దాదాపు 28 కి.మీ లోతులో భూకంపం సంభవించిందని అధికా రులు పేర్కొన్నారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నా రు. దాదాపు 523,000 జనాభా కలిగిన మజార్-ఎ షరీఫ్ సమీపంలో 28 కి.మీ లోతులో భూకంపం సంభవించిందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్ నగరమైన మజార్-ఎ షరీఫ్ సమీపంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు 20 మంది మరణించినట్లు వార్తలు వచ్చాయని, 300 మంది గాయపడ్డారని ఆరోగ్య శాఖ ప్రతినిధి సమీమ్ జోయాండా అన్నారు. గాయపడిన వారిని ఆరోగ్య కేంద్రాలకు తరలించారు. సోమవారం ఉదయం నాటికి ఆసుపత్రుల నుండి అందిన నివేదికల ఆధారంగా మరణాల సంఖ్య పెరిగిందని ఆయన అన్నారు. భూకంపం మజార్-ఎ-షరీఫ్‌లో కొంత భాగాన్ని కూడా దెబ్బతీసిందని ఆఫ్ఘనిస్తాన్‌లోని బాల్? ప్రావిన్స్ ప్రతినిధి హాజీ జైద్ తెలిపారు.భూకంప ప్రభావం గురించి సమాచారాన్ని రూపొందించే ఆటోమేటెడ్ వ్యవస్థ అయిన పేజర్ వ్యవస్థపై అరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పేజర్ పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని, విపత్తు విస్తృతంగా వ్యాపించే అవకాశం ఉందని సూచిస్తుంది. భారత ఏజెన్సీ నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ప్రకారం, ఆదివారం (నవంబర్ 2, 2026) రాత్రి 20:40:52 గంటలకు మొదటి భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 3.9గా నమోదైంది. ఐదు గంటల్లోనే, రెండవ భూకంపం హిందూ కుష్ ప్రాంతంలో సంభవించింది. ఇది రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. కాగా, బాల్? మరియు సమంగాన్ ప్రావిన్సులలోని కొన్ని ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యా యని, దీని ఫలితంగా అనేక మంది పౌరులు మరణించారని ఆఫ్ఘన్ తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.సైనిక రెస్క్యూ, అత్యవసర సహాయ బృందాలు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని, ప్రజలను రక్షించడానికి, గాయపడిన వారిని తరలించడానికి, బాధిత కుటుంబాలకు సహాయం చేయడానికి కార్యకలాపాలను ప్రారంభించాయని ఒక ప్రకటనలో తెలిపింది. సహాయక బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, మృతులు, గాయపడిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి షర్ఫత్ జమాన్ అన్నారు.ఆఫ్ఘనిస్తాన్‌లో, ముఖ్యంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే హిందూ కుష్ పర్వత శ్రేణికి సమీపంలో భూకంపాలు సర్వసాధారణం. దశాబ్దాల యుద్ధం తర్వాత, ఆఫ్ఘనిస్తాన్ విస్తృతమైన పేదరికం, తీవ్రమైన కరువు, పొరుగున ఉన్న పాకిస్తాన్, ఇరాన్ లక్షలాది మంది ఆఫ్ఘన్‌లను బహిష్కరించడం వంటి అనేక సంక్షోభాలతో పోరాడుతోంది.

# మద్యం మత్తులో బీభత్సం సృష్టించిన ట్రక్ డ్రైవర్ 10 మంది మృతి



**రాజస్థాన్:** వరుస రోడ్డు ప్రమాదాలతో దేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెండు రోజుల వ్యవధిలో దేశ వ్యాప్తంగా మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. (ఆదివారం) రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఓ టెంపో కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో 18 మంది చనిపోయారు. ( సోమవారం) తెలంగాణ రంగారెడ్డి జిల్లాలో బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో 19మంది మృతిచెందగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ రెండు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం సంచలనం సృష్టిస్తోంది.రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ ట్రక్ డ్రైవర్ తాగిన మత్తులో బీభత్సం సృష్టించాడు. ట్రక్కుతో ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రమాదం జరిగిన లోహామండి రోడ్‌లోని ఓ షాపులో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీ వీడియోలో భీకర దృశ్యాలు ఉన్నాయి. ఆ ట్రక్ అడ్డం వచ్చిన వాహనాన్ని వాయు వేగంతో ఢీకొట్టుకుంటూ వెళ్లి పలువురి ప్రాణాలు తీసింది.బ్రేకులు వెయ్యని డ్రైవర్.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఓ దారుణమైన విషయం బయటపడింది. ట్రక్ అదుపు తప్పిన తర్వాత ఆ డ్రైవర్ అర కిలోమీటర్ వరకు బ్రేకులు వెయ్యలేదు. అడ్డం వచ్చిన ఢీకొట్టుకుంటూనే వెళ్లిపోయాడు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని విచారిస్తున్నారు.

# అడగడానికి ఇంకేమీ ప్రశ్నలు లేవా



**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై మీడియా అడిగి ప్రశ్నకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సోమవారంనాడు ఘాటుగా స్పందించారు. 'మీరు ప్రతిసారి దీని గురించే ఎందుకు మాట్లాడతారు? ఇప్పుడు ఆ ప్రశ్న అడగాల్సిన పనేముంది అధిష్ఠానం కాకుండా ఎవరు ఏమి మాట్లాడినా దానికి అంతగా ప్రాధాన్యత ఉండదు' అని సమాధానమిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఐదున్నరేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో నాయకత్వ మార్పు జరగవచ్చని కొందరు ఊహాగానాలు చేస్తుండగా, కొందరు ఈ పరిణామాలను 'నవంబర్ రివల్యూషన్'గా పిలుస్తున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని ఆయన మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు.హైకమాండ్ ఏదైనా చెప్పిందా అని సీఎంను మీడియా తాజాగా ప్రశ్నించగా ఆయన సూటిగా స్పందించారు. ప్రజలు ఏదో ఒకటి చెబుతుంటారని, వారి మాటలు పట్టించుకోవాల్సి అవసరం లేదని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే దీనిపై ఏమైనా చెప్పారా? వారు ఏదైనా చెబితేనే దాని గురించి ప్రశ్నించాలని సూచించారు. మంత్రివర్గ పునర్వవస్థీకరణపై.బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర మంత్రివర్గ పునర్వవస్థీకరణపై పార్టీ హైకమాండ్‌తో మాట్లాడతానని సిద్ధరామయ్య చెప్పారు. నవంబర్ 6,11 తేదీల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నారు. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి. ఆ మరుసటి రోజు కాంగ్రెస్ అగ్రనేతలను సిద్ధరామయ్య కలుసుకోనున్నారు.

# బీజేపీ నేత అదృశ్యం



**లక్నో:** కాల్పుల ఘటన తర్వాత బీజేపీ నేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇరువర్గాల మధ్య రాజీ తర్వాత ఆయనను వదిలేశారు. ఆ తర్వాత ఆ బీజేపీ నేత అదృశ్యమయ్యారు. అయితే ఆయనను అక్రమంగా పోలీస్ కస్టడీలో ఉంచినట్లు కుటుంబం ఆరోపించింది. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. హమీర్‌పూర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు ప్రీతమ్ సింగ్ కిసాన్‌కు పెట్రోల్ బంకు ఉన్నది. అక్టోబర్ 18 అర్ధరాత్రి దాటిన తర్వాత కొందరు వ్యక్తులు బంకు సిబ్బందిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో లైసెన్స్ ఉన్న రైఫిల్‌తో ప్రీతమ్ సింగ్ కాల్పులు జరిపాడు.కాగా, కాల్పుల సమాచారం తెలుసుకున్న 25 మంది పోలీసులు ఆ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్నారు. ప్రీతమ్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. లైసెన్స్ ఉన్న రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి వేళ ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మరోవైపు ఆ మరునాడు పోలీస్ స్టేషన్ వద్ద ఇరువర్గాల మధ్య రాజీ కుదిరింది. దీంతో ప్రీతమ్ సింగ్‌ను పోలీసులు వదిలేశారు. ఆయనను కారులో ఇంటి వద్ద దించినట్లు కొందరు వ్యక్తులు తెలిపారు. అక్టోబర్ 21, 23న తన అనుచరులతో ఆయన సమావేశమయ్యారు. ఆ తర్వాత అదృశ్యమయ్యారు. కాగా, అక్టోబర్ 19 నుంచి ప్రీతమ్ సింగ్‌ను పోలీసులు అక్రమంగా కస్టడీలో ఉంచినట్లు ఆయన కుటుంబం ఆరోపించింది. ఆయన మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోర్టులో హాజరుపర్చాలని కోరుతూ అక్టోబర్ 27న అలహాబాద్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.మరోవైపు అదృశ్యమైన బీజేపీ నేత ప్రీతమ్ సింగ్ కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఆయన మొబైల్ ఫోన్ ట్రాక్ చేయగా పెట్రోల్ బంకు పక్కనే ఉన్న ఆయన నివాసం వద్ద చివరిసారి ఉన్నట్లు గుర్తించారు. గెజిటెడ్ అధికారి, అడ్మినిస్ట్రేటివ్ మెజిస్ట్రేట్ పర్యవేక్షణలో ఆ ఇంట్లో సోదా చేసినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు.కాగా, ప్రభుత్వంలోని అనేక మంది మంత్రులకు ప్రీతమ్ సింగ్ సన్నిహితుడు. 2007 అసెంబ్లీ ఎన్నికలతోపాటు 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రీతమ్ సింగ్ అదృశ్యం కావడం కలకలం రేపింది.

# ఉద్యోగమిప్పించమని వచ్చి ఎమ్మెల్యేని కుళ్లబొడిచేశాడు



**బెంగాల్ :** బ్రతకడానికి ఉద్యోగం లేక నానా అవస్థలు పడుతున్నా. ఎమ్మెల్యే సార్ ని కలిసి ఉద్యోగం ఇప్పించమని కోరతా. ఇదీ ఎమ్మెల్యే ఇంటి దగ్గరున్న సెక్యూరిటీ సిబ్బందికి ఆ వ్యక్తి చెప్పిన మాట. సరేకదాని. ఆ వ్యక్తిని ఎమ్మెల్యే ఇంట్లోకి వెళ్లనిచ్చారు సిబ్బంది. అంతే, ఎమ్మెల్యేకి దూరం నుంచి నమస్కారం పెట్టిన సదరు వ్యక్తి, దగ్గరకి వెళ్లాడోలేదో. అదే పనిగా ఎమ్మెల్యే పొట్ట మీద పిడిగుద్దులు కురిపించాడు. క్షణం ఆలస్యం చేయకుండా అదేపనిగా ఎక్కడ దొరికితే అక్కడ శరీరాన్ని కుళ్ళబొడి చేశాడు.ఈ విస్తుబోయే ఘటన పశ్చిమబెంగాల్ లో జరిగింది. బాధిత వ్యక్తి పశ్చిమ బెంగాల్‌కు చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అయిన జ్యోతిప్రియ మల్లిక్. సదరు ఎమ్మెల్యే సాక్షాత్తూ తన నివాసంలోనే దాడికి గురయ్యారు. ఆదివారం రాత్రి బిధాన్నగర్ సాల్ట్ లేక్ ప్రాంత ంలోని ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చిన యువకుడు ఇంతపని చేశాడుఈ హఠాత్ప రిణామంతో ఎమ్మెల్యేకి ఆ క్షణం ఏంజరుగుతోందో. ఏమీ పాలుపోలేదు. గుద్దు గుద్దుకీ తీవ్ర గందర గోళానికి గురైన ఎమ్మెల్యే మల్లిక్. అంతలోనే తేరుకుని బిగ్గరగా కేకలు వేశారు. ఉన్న ఫళంగా ఇం ట్లో నుంచి దిక్కులు పిక్కటిల్లేలా అరుపులు వినిపించడంతో భద్రతా సిబ్బంది పరుగుపరుగున లోనికి వెళ్లారు. విషయం తెల్సుకుని దాడికి పాల్పడ్డ యువకుడ్ని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగి ంచారు. బెంగాల్ వ్యాప్తంగానే కాదు, దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయనేతల్ని కలవరపాటుకు గురిచేస్తోంది.

# జగన్‌కు పట్టాభి సవాల్ ఏ విషయంలో అంటే




**చిత్తూరు, నవంబర్ 3:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఫైర్ అయ్యారు. వైసీపీ నుంచి జోగి రమేష్‌ను సస్పెండ్ చేయగలవా అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. మొలకలచెరువు మద్యం కేసులో టీడీపీకి చెందిన జయ చంద్రారెడ్డిపై ఆరోపణ వచ్చిన వెంటనే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం ఇది అని అన్నారు. అన్ని ఆధారాలతోనే జోగి రమేష్‌ను నకిలీ మద్యం కేసులో అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. వైసీపీ నకిలీ మద్యం వివాదాన్ని పక్కదారి పట్టించేందుకు ఏదో ఒక రకమైన కొత్త గ్రామాలకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెరలేపుతున్నారని ఆయన ఆరోపించారు. నకిలీ మద్యం వ్యవహారంలో వైసీపీ కోట్ల రూపాయలు దండుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. అద్దేపల్లి సోదరులతో జోగి రమేష్ మాట్లాడిన ఫోన్ సంభాషణలు వాట్సాప్ చాటింగ్‌లు నిజం కావా అంటూ నిలదీశారు. విదేశాల్లో నడిపిన నకిలీ మద్యం వ్యవహారాన్ని ఏపీలోనూ ఇక్కడ వారికి ట్రైనింగ్ ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయడం నిజం కాదా అని అడిగారు. జగన్మోహన్ రెడ్డి సొంత కుటుంబం కమీషనల్లోని నకిలీ మద్యం వ్యవహారం మొత్తం కూడా సాగింది నిజం కాదా అంటూ జగన్‌మోహన్ రెడ్డిపై పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు.

# జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు



**విజయవాడ, నవంబర్ 3:** మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబసభ్యులు, అనుచరులపై కేసు నమోదు అయ్యింది. (ఆదివారం) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో జోగి అనుచరులు హడావుడి చేసిన విషయం తెలిసిందే. పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ప్రభుత్వాస్పత్రి అద్దాలను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో విజయవాడ మాచవరం పోలీస్‌స్టేషన్‌లో జోగి కుటుంబసభ్యులు, అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జోగి రమేష్ కుటుంబసభ్యులపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసు నమోదు అయ్యింది. కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌తో పాటు ఆయన సోదరుడు జోగి రాముకు ఈనెల 13 వరకు కోర్టు రిమాండ్ విధించింది. ఈ క్రమంలో వారిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి పోలీసులు తరలించారు. జోగిని ఆస్పత్రికి తరలించిన సమయంలో ఆయన అనుచరులు భారీగా అక్కడకు చేరుకున్నారు. అనుచరులతో కలిసి భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్ ప్రభుత్వాస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రి వద్ద జోగి అనుచరులు, వైసీపీ కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆస్పత్రి అద్దాలను జోగి అనుచరులు ధ్వంసం చేశారు. ఈ వ్యవహారంపై స్పందించిన పోలీసులు జోగి కుటుంబసభ్యులు, అనుచరులపై ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం కేసును నమోదు చేశారు.

# పోలీసుల విచారణకు శ్యామల



**కర్నూలు, నవంబర్ 3:** వైసీపీ అధికార ప్రతినిధి, యాంకర్ శ్యామల పోలీసుల విచారణ ముగిసింది. కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై దుష్ప్రచారం చేశారంటూ చేసిన వ్యాఖ్యలపై శ్యామలకు పోలీసులు నోటీసులు అందజేశారు. విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈక్రమంలో (సోమవారం) వైసీపీ నేత విచారణకు వచ్చారు. కర్నూలు డీఎస్పీ ఆఫీసులో రెండు గంటల పాటు శ్యామలను డీఎస్పీ బాబు ప్రసాద్ విచారణ జరిపారు. దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాదం ఘటనకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై ఆధారాలు చూపాలని డీఎస్పీ కోరినట్లు సమాచారం. విచారణ అనంతరం శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని అన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపలేదా?.. బైకర్స్ బెల్టు షాపులో మద్యం తాగలేదా ? అంటూ బస్సు ప్రమాదంపై మరోసారి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. విచారణలో పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్యామల ఉక్కిరిబిక్కిరి అయినట్లు తెలుస్తోంది. 'బస్సు ప్రమాదంపై నాకు ఎలాంటి అవగాహన లేదు. నేను బస్సు ప్రమాదం ఘటనా స్థలానికి వెళ్ల లేదు. వి. కావేరి ట్రావెల్స్ బస్సు యాజమాన్యం, బస్సు డ్రైవర్‌లతో, మద్యం తాగిన బైకర్‌లతో మాట్లాడలేదు. పార్టీ ఆదేశాల మేరకు వాళ్ళు చెప్పింది మాత్రమే మాట్లాడానని' పోలీసులకు శ్యామల చెప్పినట్లు సమాచారం.

# నారా లోకేష్ నేతృత్వంలో ఏపీలో విధ్వంస పాలన



**అమరావతి :** ఏపీ వైసీపీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. నారా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన నడుస్తుందని దుయ్యబట్టారు. సోమ వారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారురాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలన్నీ నీరుగారిపోతున్నాయని ఆరోపించారు. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని జైళ్లో పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్‌ను అక్రమంగా మద్యం కేసులో ఇరికించి జైల్లో పెట్టారని అన్నారు. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్కులు దొరికాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అక్రమ మద్యం విక్రయాలు టీడీపీ నాయకుల కనుసన్నలలో జోరుగా జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. కూటమి నాయకులే అక్రమాలకు పాల్పడుతూ ఆ నెపాన్ని వైసీపీ నాయకులపై వేస్తూ అక్రమంగా కేసులు నమోదు చేయిస్తున్నారని వెల్లడించారు. తిరుపతి, సింహాచలం ఆలయాల్లో జరిగిన తొక్కిసలాట ఘటనలు మరువకముందే కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. చంద్రబాబు పరిపాలన అంతా దొల్లతనమేనని విమర్శించారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం చంద్రబాబు లోకేష్ సంతాపం

**అమరావతి, నవంబర్ 3:** తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. కలచివేసింది: చంద్రబాబు'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. లోకేష్ ట్వీట్తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టడంతో పలువురు మృత్యువాత పడటం హృదయం ద్రవించిపోయింది. మృతులకు అశ్రు నివాళులు అర్పిస్తున్నాను.



మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను.

గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.కాగా.. చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య 20కి చేరింది. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరికాసేపట్లో మృతదేహాలను పోస్టుమార్టం పూర్తికానుంది. ఆర్టీసీ బస్సును కంకర లోడ్‌తో ఉన్నలారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మొదట 17 మంది చనిపోయినట్లు సమాచారం రాగా... ఆ తరువాత మృతుల సంఖ్య పెరిగి 20కు చేరింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మృతుల కుటుంబసభ్యులు చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి చేరుకుంటున్నారు. తమ వారి మృతదేహాలను చూసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేళాయె సైబీరియన్ పక్షుల రాకపై పవన్ ట్వీట్


**అమరావతి, నవంబర్ 3:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు. ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారుఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో



టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయి ంగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుపానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమిం గోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వింగ్డ్ గెస్ట్స్ ఆఫ్ ఏపీ అని హ్యాష్ ట్యాగ్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# లండన్‌లో సీఎం చంద్రబాబు బిజీబిజీ పారిశ్రామిక దిగ్గజాలతో

వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు లండన్ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం బిజీబిజీగా గడుపనున్నారు. వ్యక్తిగత పర్యటన అనంతరం సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లండన్‌లో వివిధ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీకానున్నారు. ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అఫైర్స్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జరాల్డ్‌తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరోప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యువబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో భేటీ అవుతారు. రోల్స్ రాయస్ గ్రూప్ సీటీఓ నిక్కి గ్రేడి స్మిత్‌ను ముఖ్యమంత్రి కలువనున్నారు. అలాగే ఎస్రామ్, ఎమ్రామ్ గ్రూప్ చైర్మన్ శైలేష్ హిరనందానీతోనూ భేటీ అవుతారు. ఆపై శామ్కో హెూల్డింగ్ లిమిటెడ్ చైర్మన్ సంపత్ కుమార్ మల్లాయతో సీఎం సమావేశమవుతారు. అనంతరం లండన్‌లోని పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో



పాల్గొంటారు. విశాఖలో ఈ నెల 14,15 తేదీల్లో నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశానికి బ్రిటిష్ హెల్త్ టెక్ పరిశ్రమల అసోసియేషన్ ఎండీ పాల్ బెంటన్, ఏఐపాలసీ ల్యాబ్, ఫిడో టెక్,పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫైన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు హాజరుకానున్నారు. అలాగే ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో లండన్‌లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరైస్వామి భేటీ కానున్నారు. కాగా.. లండన్ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రెండు అవార్డులను అందుకోనున్నా రు. 4న ప్రతిష్ఠాత్మక సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్(ఐవోడీ) నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హెూదాలో, ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటేజ్ ఫుడ్స్ వీసీ, ఎండీ హెూదాలో భువనేశ్వరి స్వీకరించనున్నారు.

# మంచి వెనకే చెడు అంతా డైవర్ట్ కోసమేనా వర్మ అనుమానాలు


**కాకినాడ, నవంబర్ 3:** ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో ముందుకు వెళుతుంటే జగన్ అండ్ టీం వాటిని డైవర్ట్ చేస్తున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... కర్నూలులో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సభ హిట్ అయిన వెంటనే సింహాచలంలో గోడ కూలిపోయిందని తెలిపారు. మొంథా తుపాన్ వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చంద్రబాబు ప్రభుత్వం అప్రమత్తమైందని.. ఆ వెంటనే శ్రీకాకుళం ఆలయంలో ప్రమాదం జరిగిందని అన్నారు. చంద్రబాబు మంచి పని ప్రజల్లోకి వెళుతుంటే వెంటనే ఇన్నిడెంట్లు ఎందుకు అవుతున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని. ఇటువంటి ఘటనలపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని.. వీటిపై డీజీపీ విచారణ జరపాలని కోరారు డైవర్ట్ చేయడానికి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని దురుద్దేశంతో చేస్తున్నారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నిమిషంలో ఫీల్డ్‌లో దిగారని...



జగన్ మాత్రం ప్యాలెస్‌లోనే కూర్చున్నారని విమర్శించారు. సీఎం రిస్క్ చేసి మరీ ఫీల్డ్‌కు వచ్చారని తెలిపారు. జగన్ ఇప్పటి వరకు ప్యాలెస్ నుంచి ఎందుకు బయటకు రాలేదని నిలదీశారు. తుపానుపై సీఎం చంద్రబాబు అడుగడునా అప్రమత్తమై పనిచేశారని తెలిపారు. గత ఐదేళ్లలో సీఎంగా జగన్ రాష్ట్రానికి ఏం వెలగబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. విపత్తుల సమయంలో జగన్ ఎప్పుడైనా పర్యటించారా. గాలిలో తిరగడం తప్ప ఏం చేశారంటూ ఫైర్ అయ్యారు. కష్టం వస్తే చంద్రబాబు 5 నిమిషాల్లో అక్కడ ఉంటున్నారని తెలిపారు. గత వైసీపీ హయాంలో ఐదు ప్రకృతి విపత్తులు వచ్చాయని.. అయినా ఏనాడు ప్రజలను ఆదుకోలేదని దుయ్యబట్టారు. 30 వేల కోట్లు రైతుల నష్టపోతే మీరు ఇచ్చింది కేవలం రూ.2 వేలు కోట్లు మాత్రమే అంటూ మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు

**అనకాపల్లి:** భారత దేశ ఆర్థిక వ్యవస్థలో పరిశ్రమలే కీలకమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. ఇక్కడి ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగిస్తామని తెలిపారు. విశాఖ ఉక్కును గాడిలో పెట్టడానికి, పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూ.1140 కోట్ల ప్యాకేజీ అందించిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో వికసిత భారత్ లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో డిసెంబర్ నెలలో మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ జరగబోతోందని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే



భారతదేశం నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా విశాఖలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ 7.3 టన్నుల సామర్థ్యంతో పని చేస్తుందన్నారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసే స్టీల్ ప్లాంట్ తొలి దశలోనే 17 టన్నుల సామర్థ్యంతో పని చేస్తోందని వివరించారు. 2029 నాటికి నక్కపల్లి స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయిలోకి అందుబాటులోకి వస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లిలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు సంబంధించి సంవత్సరంలోపే అన్ని అనుమతులు మంజూరు చేసామని భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి!




మానవ శరీరంలో ముఖ్యమైన అవయవాలు మూత్రపిండాలు. మూత్రపిండాలు సక్రమంగా పనిచేస్తేనే మన శరీరంలోని మిగతా అంగాల పనితీరు కూడా బాగుంటుంది. ప్రస్తుతం భారత దేశంలో మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది తొలిదశలో మూత్రపిండాల గురించి పట్టించుకోకపోవటం ఇందుకు ఒకకారణంగా చెప్పొచ్చు

**కిడ్నీలను కాపాడుకోవటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** ప్రస్తుతం రకరకాల మూత్రపిండాల సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం, డెంగ్యూ, మలేరియా, హెచ్ఐవి పాజిటివ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, మూత్రపిండాలలో రాళ్లు కొన్ని రకాల మందుల వల్ల కూడా కిడ్నీ సమస్యలు వస్తాయి .అయితే మనం మన కిడ్నీలను కాపాడుకోవాలంటే ఏం చేయాలి? అనేది ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి . కిడ్నీలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

**కిడ్నీల విషయంలో ఈ జాగ్రత్తలు అవసరం :** కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి. మాంసాహారాన్ని ఎక్కువ తీసుకోకూడదు. కిడ్నీల ఆరోగ్యం కోసం ప్రతి రోజు కనీసం ఒక 30 నిమిషాల పాటు అయినా వ్యాయామం చేయాలి. మనం తినే ఆహారంలో కచ్చితంగా ఫైబర్ కంటెంట్ ఉండేలా చూసుకోవాలి. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ఉంటే మానుకోవాలి. నొప్పుల కు సంబంధించి చీటికిమాటికి టాబ్లెట్లు, అనవసరమైన స్టెరాయిడ్లు వాడకుండా ఉండాలి.

**దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు నిర్లక్ష్యం చెయ్యొద్దు :** ఇక మధుమేహంతో బాధపడేవారు, హైబీపీతో బాధపడుతున్న వారు, తరచూ పరీక్షలు చేసుకుంటూ వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలి. రక్తహీనతతో బాధపడుతున్న వారు నీరసం, ఒళ్ళు నొప్పులు, ఆయాసం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు వైద్యుల సలహా మేరకు మూత్రపిండాల పనితీరును చెక్ చేయించుకుని అవసరమైతే మందులు వాడాలి.

# సినీ తారల్లా ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలా..? అయితే ఈ ఆహారాలను తీసుకోండి..!



మనం పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు మన చర్మం అనేక మార్పులకు లోనవుతుంది. వయస్సు మీద పడే కొద్దీ చర్మంలో ముడతలు పెరిగిపోతాయి. అయితే మనం తినే ఆహారం, ఒత్తిడి, కాలుష్యం, పలు ఇతర కారణాల వల్ల కూడా చర్మం త్వరగా ముడతలు పడుతుంది. మనం పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు మన చర్మం అనేక మార్పులకు లోనవుతుంది. వయస్సు మీద పడే కొద్దీ చర్మంలో ముడతలు పెరిగిపోతాయి. అయితే మనం తినే ఆహారం, ఒత్తిడి, కాలుష్యం, పలు ఇతర కారణాల వల్ల కూడా చర్మం త్వరగా ముడతలు పడుతుంది. కానీ సినిమా తారలు మాత్రం ఎప్పుడు చూసినా ఒకేలాంటి అందంతో కనిపిస్తారు. వారి వయస్సు అసలు పెరుగుతున్నట్లు కనిపించరు. ఇక హీరోలు అయితే 50 ఏళ్లు వచ్చినా కూడా యువహాకులలాగే కనిపిస్తుంటారు. సినిమా తారలు పాటించే డైట్‌ను మనం పాటించకపోయినా మనం తీసుకునే ఆహారం విషయంలో మాత్రం కొన్ని మార్పులు చేసుకుంటే అచ్చం వారిలా ఎల్లప్పుడూ యంగ్‌గా కనిపించవచ్చు. మన చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించాలంటే తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలకూర..**

పాలకూరను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది. పాలకూరలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను తగ్గేలా చేస్తాయి. పాలకూర జ్యూస్‌ను రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతుంటే ఫలితం ఉంటుంది. పాలకూరలో ఉండే విటమిన్ సి,యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాపాడుతాయి. చర్మం ఎల్లప్పుడూ మెరిసేలా చేస్తాయి. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో సబ్జా గింజలు కూడా మేలు చేస్తాయి. ఈ గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఒక టీస్పూన్ సబ్జా గింజలను రోజూ నీటిలో నానబెట్టి తింటుండాలి. ఈ గింజల్లో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మంపై ఉండే ముడతలను తగ్గిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**టమాటాలు..**

టమాటాలు కూడా మన చర్మాన్ని అందంగా కనిపించేలా చేస్తాయి. టమాటా సూప్‌ను తరచూ తాగాలి. లేదా టమాటా జ్యూస్‌ను రోజూ ఉదయం ఒక కప్పు మోతాదులో తాగాలి. టమాటాలను అడ్డంగా చక్రాల్లా కోసి ముఖంపై రుద్దవచ్చు. టమాటా గుజ్జుతో ఫేస్ ప్యాక్ తయారు చేసి ముఖానికి అప్లై చేయవచ్చు. ఇలా చేస్తుంటే చర్మంపై ఉండే ముడతలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. టమాటాల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది చర్మానికి సహజసిద్ధమైన మెరుపును ఇస్తుంది. టమాటాలలో యాంటీ ఏజింగ్ లక్షణాలు ఉంటాయి. కనుక టమాటాలను ఎలా వాడినా సరే యవ్వనంగా కనిపిస్తారు. చర్మంపై ముడతలు అసలు కనిపించవు.

**బాదంపప్పు..**

చర్మ సౌందర్యానికి ఎంతో మేలు చేసే విటమిన్ ఇ బాదంపప్పులో సమృద్ధిగా ఉంటుంది. బాదం పప్పులను రోజూ గుప్పెడు తీసుకుని నీటిలో నానబెట్టి తింటుండాలి. లేదా బాదంనూనెను చర్మానికి రాయవచ్చు. బాదంపప్పులను పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ ట్రై చేయవచ్చు. ఇలా బాదం పప్పులను వాడితే వాటిల్లో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మం సహజసిద్ధంగా నిగారింపును సొంతం చేసుకుంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కణాలు ఆక్సిజన్‌ను ఉపయోగించుకునేలా చేస్తాయి. దీంతో కణాలకు ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని సంరక్షి స్తుంది. దీని వల్ల ఎల్లప్పుడూ కాంతివంతంగా, యవ్వనంగా కనిపిస్తారు. ఇలా పలు ఆహారాలను తీసుకుంటే సినీ తారల్లా ఎప్పుడూ యంగ్ గా కనిపించవచ్చు.

# ఈ ఆహారాలను రోజూ తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పు దినుసులు, కంద మూలాలు, సుగంధద్రవ్యాలను మానవుడికి ప్రకృతి అందించిన వరంగా చెప్పవచ్చు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం చాలా మందికి అలవాటు. పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పు దినుసులు, కంద మూలాలు, సుగంధ ద్రవ్యాలను మానవుడికి ప్రకృతి అందించిన వరంగా చెప్పవచ్చు. ఆయా సీజన్లలో పండే పండ్లను తినడం చాలా మందికి అలవాటు. పూర్వకాలంగా మనం ఇలాగే ఆహారాలను తింటున్నాం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, ఇతర తృణ ధాన్యాలను మనం ఆహారంగా తింటుంటాం. వీటిని ఆహారంగా తీసుకుంటే శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. ఇదే అసలు ఉత్తమమైన జీవనవిధానమని కూడా ప్రకృతి వైద్యులు చెబుతుంటారు. ఆహారం జీవం ఉన్న ప్రతి జీవికి అత్యవసరమైంది. పిండి పదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు, మినరల్స్, ఫైబర్ వంటివి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఈ పోషకాలను కలిగిన ఆహారాలను రక్షణ కవచాలుగా నిలిచే ఆహారాలని చెప్పవచ్చు.

**విటమిన్ సి..**

శరీరంలో రోగ నిరోధక శక్తి ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్రతి సీజన్ మారే సమయంలోనూ మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లను తాగినా కూడా వ్యాధులు వస్తుంటాయి. తరచూ మనకు దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరికి అలర్జీలు కూడా ఉంటాయి. వీటన్నింటి నుంచి బయట పడాలంటే మన ఇమ్యూనిటీ పవర్ ఎక్కువగా ఉండాలి. అందుకు కొన్ని ఆహారాలు తోడ్పడుతాయి. విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరం వైరస్, బ్యాక్టీరియాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తుంది. టమాటా, ఆలుగడ్డలు, నారింజ, నిమ్మ, కివి, పైనాపిల్, ద్రాక్ష పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.

**జింక్ ఆహారాలు..**

శరీరం కోల్పోయిన యాంటీ బాడీ కణాలను తిరిగి పునర్నిర్మితం చేయడంలో జింక్ దోహద పడుతుంది. జింక్ మనకు గుడ్లు, మాంసం, పెరుగు, పాలు, బీన్స్, సీఫుడ్‌లలో లభిస్తుంది. ప్రతి రోజూ ఒక కప్పు పెరుగును తీసుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. రోగాలు రాకుండాచూస్తుంది. ప్రతి రోజూ అర కప్పు క్యారెట్లను తినాలి. వీటి లో ఉండే బీటా కెరోటిన్, విటమిన్ బి6 యాం టీ బాడీ కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీని వల్ల రోగ నిరోధక వ్యవస్థ యాక్టివ్‌గా పనిచేస్తు ంది. వెల్లుల్లిలో ఉండే మినరల్స్ బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లపై పోరాడేలా చేస్తాయి. ప్రతి రోజూ ఆహారంలో ఒక స్పూన్ వెల్లుల్లి మిశ్ర మాన్ని తీసుకుంటుంటే ఆరోగ్యంగా ఉంటారు.

**ఐరన్ ఉన్నవి..**

రోజూ నాలుగు లేదా ఐదు ఖర్జూరాలను తీసుకోవడం వల్ల శరీరానికి సరిపడా ఐరన్ అందుతుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను కూడా ఉత్తేజం చేస్తుంది. పొటాషియం అధికంగా ఉండే అరటి పండ్లను కూడా తరచూ తినాలి. దీని వల్ల రక్తపోటు తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా పలు సరైన ఆహారాలను తింటే రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన ఆహారంలోనూ మార్పులు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రోగాలు రాకుండా శరీరం సురక్షితంగా ఉంటుంది.

# పరగడపున వాముని తీసుకుంటే బెల్లీ, బరువు తగ్గడమే కాదు, మరెన్నో లాభాలు, ఎలా తీసుకోవాలంటే



వాముని ఆహారంలో చాలా మంది వాడతారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. దీనిని తినడం వల్ల జీర్ణక్రియ పెరుగుతుంది. అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. జలుబు, దగ్గు,పంటి,చెవినొప్పులు కూడా దూరమవుతాయి.ఈ గింజల్ని తింటే ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పిని తగ్గించడంలో సాయపడుతుంది.ఉబ్బసం,కిడ్నీ ఫెయిల్యూర్,బరువుతగ్గడం, పీరియడ్స్ ప్రాబ్లమ్స్ కూడా తగ్గుతాయి. వాము ని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి.వాములో కేలరీలు, కార్బోహైడ్రేట్స్,ఫైబర్,కొవ్వు,కాల్షి యం,ఐరన్, పొటాషియం,పాస్ఫరస్,సోడియం లుఉంటాయి వాముని ఎక్కువగా పిండివంటలు,వాము చారు,వాముపొడి ఇలా రకరకాలుగా వాడతాం.

**పంటి నొప్పికి**

వాముని తీసుకోవడం వల్ల తరచుగా వచ్చే పంటి నొప్పి కూడా తగ్గుతుంది. పంటినొప్పిని తగ్గించే గుణాలు వాములో పుష్కలంగా ఉంటాయి. దీనికోసం మీరు నోటిలో వాముని ఉంచి వాటి రసాన్ని పీలుస్తూ వాటిని నమిలి మింగి ఆ తర్వాత గోరువెచ్చని నీరు తాగండి. ఇలా చేస్తే వేధించే పంటి నొప్పిని దూరం చేసుకోవచ్చు. దీంతోపాటు,చెడు వాసన రావడం కూడా తగ్గుతుంది.అంతేకాకుండా, పీరియడ్స్ పెయిన్, కడుపునొప్పి ఇతరసమస్యలుకూడా తగ్గుతాయి.

**కిడ్నీల్లో రాళ్లు**

ఆహారంతో పాటు వాము తీసుకుంటే కిడ్నీల్లోని రాళ్లు కరిగిపోతాయి.తేనె, వెనిగర్, వాము నానబెట్టిన నీటిని 10 రోజుల పాటు ఉదయాన్నే తీసుకుంటే మూత్రపిండాల్లో రాళ్లు కరిగిపోయే అవకాశం ఉంది.ఈ నీటిని రెగ్యులర్‌గా తాగితే బ్లడ్ ప్రెజర్ కూడా తగ్గుతుంది.

**బరువు తగ్గడానికి**

బరువు తగ్గించడంలో వాము చాలా కీ రోల్ పోషిస్తుంది. బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించేందుకు ఓ గ్లాసు నీటిలో అరచెంచా వాము వేసి రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఆ నీటిని వడకట్టి, అందులో కొద్దిగా తేనె కలిపి ఉదయాన్నే పరగడపున తాగితే పొత్తికడుపులో పేరుకు పోయిన బెల్లీ ఫ్యాట్ తగ్గుతుంది. దీంతో బరువు కూడా తగ్గుతారు.

**జలుబు, దగ్గు తగ్గేందుకు**

చాలా మందికి సీజన్ చేంజ్ అయినప్పుడల్లా జలుబు, దగ్గు వంటి సమస్యలొస్తాయి. వీటిని తగ్గించుకునేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో శోథ నిరోధక గుణాలు ఉంటాయి. ఇవి దగ్గు,జలుబు నుండి మిమ్మల్ని కాపాడతాయి. వాములోని ఏరోసోల్స్ పిల్లల్లో జలుబు, ఉపశమనం నుండి రిలాక్స్ చేస్తాయి. దీని కోసం వాము,వాము ఆకుల్ని నీటిలో మరిగించి కషాయంలా చేసి తాగాలి. దీంతో జలుబు, దగ్గు వంటి సమస్యలు తగ్గుతాయి.

**జీర్ణ సమస్యలు**

వాములో ఉన్న గుణాల కారణంగా వీటిని తీసుకుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. వీటిని తీసుకుంటే కడుపు ఉబ్బరం, ఆపానవాయువు, జీర్ణసమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది. వేడినీటిలో కొద్దిగా ఉప్పు, పసుపు కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

**ఎలా తినొచ్చు**

వాముని చికెన్, చేప వంటి వంటల్లో వాడొచ్చు. అదనంగా, వాముని హెర్బల్ టీలు, జ్యూస్‌లు, బిస్కెట్స్, సలాడ్స్, సూప్స్ఇలా ఎలా అయినా తీసుకోవచ్చు. వీటిని మన డైట్‌లో రకరకాలుగా యాడ్ చేసుకోవచ్చు. దీంతో చాలా వరకూ వీటిలోని లాభాలను మనం పొందొచ్చు.

**సైడ్ ఎఫెక్ట్స్**

గర్భిణీలు,పాలిచ్చే తల్లులు వాము నీటిని తీసుకోవద్దు.ప్రెగ్నెన్సీ సమయంలో వాము ఆధారిత ప్రోడక్ట్స్ తీసుకోవడం వల్ల అబార్షన్ అయ్యే ప్రమాదం పెరుగుతుందని డాక్టర్స్ అంటున్నారు.పాలిచ్చే తల్లులు వాము తీసుకుంటే తల్లి పాలస్రావం తగ్గుతుందని డాక్టర్స్ చెబుతున్నారు.

# క్యాన్సర్ ఉన్నవారికి వరం.. ఈ పొడి.. ఇంకా ఎన్నో లాభాలు..!



ఈ మధ్య కాలంలో చాలా మంది హెర్బల్ ఉత్పత్తులను ఎక్కువగా వాడుతున్నారు. చాలా చోట్ల మనకు స్పిరులినా అనే పదం వినిపిస్తోంది. అయితే ఇంతకీ స్పిరులినా అంటే ఏమిటి..?దీన్ని తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి..?ఈ మధ్య కాలంలో చాలా మంది హెర్బల్ ఉత్పత్తులను ఎక్కువగా వాడుతున్నారు. చాలా చోట్ల మనకు స్పిరులినా అనే పదం వినిపిస్తోంది. అయితే ఇంతకీ స్పిరులినా అంటే ఏమిటి..?దీన్ని తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి..?అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. స్పిరులినాను ఆకుపచ్చని ఆహారంగా చెబుతారు. సముద్ర గర్భంలో పెరిగే ఒక రకమైన నాచునే స్పిరులినా అంటారు. దీన్ని సేకరించి ఎండ బెట్టి పొడి చేసి విక్రయిస్తారు. లేదా ట్యాబ్లెట్ల రూపంలోనూ మనకు స్పిరులినా అందుబాటులో ఉంది. డాక్టర్ సలహా మేరకు స్పిరులినాను తీసుకోవచ్చు. స్పిరులినా మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఆఫ్రికాలో స్పిరులినాను ఆహారంగా కూడా తీసుకుంటారు.

**ఐరన్ వృద్ధికి..**

స్పిరులినాలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల రక్తహీనతతో బాధపడుతున్నవారికి స్పిరులినా ఎంతో మేలు చేస్తుంది. రోజుకు 1 నుంచి 2 గ్రాముల మేర స్పిరులినా పొడిని తీసుకుంటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. మనం తినే ఆహారం నుంచి ఐరన్‌ను శోషించుకోవడం కష్టంగా ఉంటే స్పిరులినాను వాడవచ్చు.పాలకూర కన్నా మనకు అధిక ఐరన్ స్పిరులినాలో లభిస్తు ంది. అలాగే స్పిరులినాలో బీటా కెరోటిన్ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. 1 గ్రాము స్పిరులినాను తీసుకుంటే 2 మిల్లీగ్రాముల విటమిన్ ఎను పొందవచ్చు. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి సమస్యలు తగ్గుతాయి.

**క్యాన్సర్ ఉన్నవారికి..**

స్పిరులినాను తీసుకోవడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. స్పిరులినాను తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అలసట, నీరసం నుంచి ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కారణంగా కీమో థెరపీ చేయించుకునేవారు దీన్ని వాడితే తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుంది. క్యాన్సర్ ఉన్నవారికి స్పిరులినా ఎంతో మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్ లెవల్స్‌ను సైతం తగ్గించగలదు. నాడీ మండల సమస్యలు ఉన్నవారు స్పిరులినాను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి. స్పిరులినా లివర్ ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. లివర్ శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

**గర్భిణీలకు..**

కొందరు పోషకాహార నిపుణులు గర్భిణీలకు కూడా స్పిరులినాను వాడమని చెబుతుంటారు. దీని వల్ల శిశువుకు కావల్సిన విటమిన్ ఎ లభిస్తుంది.పిండం ఎదుగుదల సరిగ్గా ఉంటుంది పుట్టుకతో లోపాలు రాకుండా అడ్డుకోవచ్చు బాలింతలు స్పిరులినాను తీసుకుంటే పాలు బాగా పడతాయి. స్పిరులినాలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. అందు కనే స్పిరులినాను సౌందర్య సాధన ఉత్పత్తుల్లో నూ ఉపయోగిస్తున్నారు. స్పిరులినాను ఫేస్ ప్యాక్‌గా కూడా వాడవచ్చు. అలాగే జుట్టుకు ఇది హెయిర్ కండిషనర్‌గా పనిచేస్తుంది. శిరోజాలు ఒత్తుగా,దృఢంగా పెరిగేలా చేస్తుంది.ఇన్ని లాభాలు ఉన్నాయి కనుక స్పిరులినాను వాడాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డాక్టర్ సలహా మేరకు మోతాదులో దీన్ని వాడితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని అంటున్నారు.

# దంతాలను తెల్లగా మార్చే టూత్‌పౌడర్, ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు, ఏమేం కావాలంటే



నవ్వు అందంగా ఉండాలంటే దంతాలు మిలమిల మెరవాలి. దీనికోసం చాలా మంది చాలా ప్రయత్నాలు చేస్తారు.రకరకాల పేస్టులు వాడతారు.అలా కాకుండా ఇంట్లోనే మూలికలతో టూత్‌పౌడర్ తయారుచేసుకోవచ్చు.దీని వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అంతేకాకుండా చిగుళ్లు కూడా హెల్దీగా మారతాయి.ఈ టూత్‌పౌడర్‌ని తయారుచేసేందుకు వాడే పదార్థాలన్నీ సహజంగా మనకి లభించేవే. కాబట్టి, కెమికల్స్ వల్ల దంత సమస్యలొస్తాయనే భయమే అవసరం లేదు. ఇక మరి అసలు టూత్‌పౌడర్ తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఏంటో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం

ఎండిన తులసి ఆకులు ఓ కప్పు ఆవ లేదా కొబ్బరి నూనె కొద్దిగా

**ఏం చేయాలి**

తులసి ఆకులని మెత్తని పొడిలా చేసి జల్లించి ఓ సీసాలో స్టోర్ చేసుకోవాలి. దీనిని అవసరమైనప్పుడల్లా తీసుకుని ఆవాల నూనె, కొబ్బరి నూనెతో కలిపి పేస్టులా చేయాలి.దీంతో టూత్‌బ్రష్‌తో మీ పళ్లు తోమండి.ఎంతలా మనం నేచురల్ పదార్థాలతో చేసినప్పటికీ దీనిని రెగ్యులర్‌గా వాడాల్సిన అవసరం లేదు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు వాడాలి. ఇలా తోమడం వల్ల దంతాల మధ్య ఇరుక్కున్న వ్యర్థాలన్నీ దూరమైపోతాయి. పాచి కూడా ఉండదు. దంతలు చక్కగా మిలమిలగా మెరుస్తాయి.

**తులసిలోని గుణాలు**

తులసిని మనం ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు దూరం చేసేందుకు వాడతాం.దీనికి కారణం తులసి యాంటో మైక్రోబయల్ గుణాలు ఉన్నాయి.ఇవి నోటిలోని బ్యాక్టీరియా, క్రిములతో పోరాడతాయి.తులసి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు పంటి నొప్పి,ట్రీట్‌మెంట్‌కి సాయపడతాయి.తులసిలోని యాంటీ ఆక్సిడెంట్స్ నోటిపూత,ఇతర సమస్యల్ని కూడా తగ్గిస్తాయి.

**కొబ్బరినూనె**

కొబ్బరినూనెని వాడడం వల్ల హానికరమైన బ్యాక్టీరియా దూరమై నోటి దుర్వాసన తగ్గుతుంది. దీంతో పాటు దంతక్షయం, చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే హానికరమైన బ్యాక్టీరియా దూరమవుతుంది.కొబ్బరినూనెని వాడడం వల్ల చిగుళ్ల సమస్యలు దూరమవుతాయి.చిగురు వాపు వంటి సమస్యలు దూరమై నోటి దుర్వాసన తగ్గుతుంది. అంతేకాకుండా నాలుకపై పూత కూడా తగ్గుతుంది.

**ఆవనూనె**

ఆవనూనెలో యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఉన్నాయి.ఇవి నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాని చంపడానికి హెల్ప చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం, ఆవనూనెని వాడడం వల్ల పాచి, చిగుళ్ల వాపు, చిగుళ్ల నుంచి రక్తస్రావం వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. ఆవనూనెని వాడడం వల్ల నోటిలోని లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయి. ఇది దంతాలను బలంగా చేసి, కేవిటీలు రాకుండా హెల్ప్ చేస్తాయి.

**వాడే ముందు**

ఈ టూత్‌పౌడర్‌ని చిన్నపిల్లలకి వాడే ముందు డెంటల్ డాక్టర్‌ని కన్సల్ట్ అవ్వాలి.తక్కువ మొత్తంలోనే పౌడర్ వాడాలి.రోజూ అవసరం లేదు. వారానికి 1 లేదా 2 సార్లు వాడొచ్చు. అదే విధంగా, నార్మల్‌గా రోజుకి 2 సార్లు పళ్లు తోమడం మంచిది.సున్నితంగా నాలుకని స్క్రబ్ చేయాలి.భోజనం తర్వాత నోటిని క్లీన్ చేస్తే మంచిది.ప్రతి 6 నెలలకి ఓ సారి డెంటల్ చెకప్ తప్పనిసరి.

# పొట్ట చెత్తబుట్ట కాదు

మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి.



### చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

### సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.

### ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగులమయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం ,ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలెబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి,ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

### మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధికస్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

### రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దాని వల్ల అది అరగ టానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతు వులకు నెమరు వేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రి యగా మారుతుంది. మీరు నో ట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుట కలో మింగేయాలి.

### ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగు తారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మనస్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించ టానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయ ంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

### ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి?తీపి (మధురం) ,పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు),చేదు (తిక్తం), వగరు (కషాయం) తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషక విలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని,జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణఇవ్వాలని చెబుతూ వస్తున్నారు.

# మీ పిల్లలకు ఈ పోషకాలు ఉండే ఆహారాలను ఇస్తున్నారా..? లేదా..?

మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా.. అని చూసుకోవడం మాత్రమే కాదు, పిల్లలకు కూడా అన్ని పోషకాలు లభిస్తున్నాయా.. లేదా.. అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా.. అని చూసుకోవడం మాత్రమే కాదు, పిల్లలకు కూడా అన్ని పోషకాలు లభిస్తున్నాయా.. లేదా.. అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. వారికి పెట్టే ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌తోపాటు ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివన్నీ లభిస్తున్నాయా, లేదా అనేది చూసుకోవాలి. వారికి సమతుల ఆహారాన్ని అందించినప్పుడే వారు చదువుల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. అలాగే క్రీడల్లోనూ ప్రతిభ చూపిస్తారు. కనుక పిల్లల ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలి. చిన్నారుల శరీరం పెరిగేందుకు ప్రోటీన్లు ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కనుక ప్రోటీన్లను అధికంగా ఇవ్వాలి.



### ప్రోటీన్లు..

గాయాలు తగిలినప్పుడు ప్రోటీన్లను ఎక్కువగా అందిస్తే త్వరగా కోలుకుంటారు. కోడిగుడ్లు, పప్పు దినుసులు, చికెన్, మటన్, బాదంపప్పు, చిక్కుడు జాతి గింజలు, మొలకెత్తిన విత్తనాలు వంటి వాటిల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే తక్షణ శక్తి కోసం పిండి పదార్థాలను కూడా అందించాలి. చిరు ధాన్యాలు, బియ్యం, గోధుమలు వంటివి ఈ కోవకు చెందుతాయి. మీ పిల్లలకు పిండి పదార్థాలు లభించాలంటే ఓట్స్ కూడా ఇవ్వవచ్చు. ఇక పిల్లలకు కొవ్వు పదార్థాలతోనూ ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలోని ముఖ్య భాగాలైన మూత్రపిండాలు, గుండె లాంటి వాటికి కొవ్వులు అవసరం అవుతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తినాలి. వెన్న, నెయ్యి, పాలు, పల్లీలు, గింజలు, విత్తనాలు వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని కూడా చిన్నారులకు రోజూ ఇవ్వాలి.

### మినరల్స్..

పిల్లలకు కచ్చితంగా రోజుకు 1 కోడిగుడ్డును ఇవ్వాలి. ఇది వారికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. రోజుకు ఒక కోడిగుడ్డును పిల్లలకు తినిపిస్తే వారికి పోషణ సమృద్ధిగా లభిస్తుంది. గుడ్డులో మన శరీరానికి కావల్సిన పోషకాలు దాదాపుగా అన్నీ ఉంటాయి. కనుక పిల్లల్లో పోషకాహార లోపం ఏర్పడుతుందన్న భయం ఉండదు. కోడిగుడ్డులో 11 రకాల ఆమ్లాలు ఉంటాయి. ఇవి పిల్లల పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తాయి. కనుక రోజుకు ఒక కోడిగుడ్డును వారికి తినిపించాలి. అలాగే పిల్లలకు మినరల్స్ కూడా అందేలా చూడాలి. మినరల్స్ వల్ల వారిలో ఎముకలు, దంతాలు సరిగ్గా, ఆరోగ్యంగా పెరుగుతాయి. శరీర నిర్మాణం సరిగ్గా ఉంటుంది. మినరల్స్ లోపం ఏర్పడితే వారిలో ఎముకలు బలహీనంగా మారే చాన్స్ ఉంటుంది. అలాగే రక్తం తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉండదు. వారు ఎల్లప్పుడూ చురుగ్గా ఉండలేరు. బద్దకంగా ఉంటారు. ఈ లక్షణాలన్నీ మినరల్స్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాంటి పిల్లలకు మినరల్స్ ఉండే ఆహారాలను ఇస్తే ఫలితం ఉంటుంది.

### అయోడిన్ కూడా..

మినరల్స్ ఎక్కువగా మాంసం, గుడ్లు, చేపలు, పాలు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, ఖర్జూరా, నట్స్, విత్తనాల్లో ఉంటాయి. వీటిని పిల్లలకు రోజూ తినిపిస్తే మేలు జరుగుతుంది. అలాగే పిల్లలకు సరైన మోతాదులో అయోడిన్ లభించేలా చూడాలి. అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరు సరిగ్గా ఉండేలా చూస్తుంది. అయోడిన్ లభించకపోతే పిల్లలకు భవిష్యత్తులో థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అయోడిన్ ఎక్కువగా చేపలు, కోడిగుడ్లు, రొయ్యలు తదితర ఆహారాల్లో లభిస్తుంది. అలాగే మొలకెత్తిన విత్తనాలను కూడా పిల్లలకు రోజూ పెట్టాలి. దీంతో ప్రోటీన్లు, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి వారి శరీర నిర్మాణానికి, రోగ నిరోధక వ్యవస్థ పటిష్ట తకు దోహదం చేస్తాయి. ఇలా ఆయా ఆహారా లను పిల్లలకు తినిపిస్తుంటే వారు ఎంతో చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా చదువుతారు, క్రీడల్లోనూ యాక్టివ్‌గా పాల్గొంటారు. శరీరంలో శక్తి, సామర్థ్యాలు పెరుగుతాయి.

# రాగి పాత్రలో నీళ్లను నిల్వ చేస్తే

## అసలు ఏం జరుగుతుంది..? ఆ నీళ్లను ఎందుకు తాగాలి..?

పూర్వం ఒకప్పుడు మన ఇళ్లలో కేవలం రాగి పాత్రల్లోని నీటినే తాగేవారు. కానీ ఇప్పుడు మనం ప్లాస్టిక్ బాటిల్స్‌ను నీటి కోసం ఉపయోగిస్తున్నాం. వీటి వల్ల రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. పూర్వం ఒకప్పుడు మన ఇళ్లలో కేవలం రాగి పాత్రల్లోని నీటినే తాగేవారు. కానీ ఇప్పుడు మనం ప్లాస్టిక్ బాటిల్స్‌ను నీటి కోసం ఉపయోగిస్తున్నాం. వీటి వల్ల రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. కానీ ఇలా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌లో నిల్వ ఉంచిన నీటిని తాగడం ఆరోగ్యకరం కాదని ఆయుర్వేదం చెబుతోంది. రాగి పాత్రల్లో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను రోజూ ఉదయం కనీసం ఒక సారి అయినా సరే తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే రాగి పాత్రలో నీళ్లను ఉంచితే అసలు ఏం జరుగుతుంది..? అంటే.. రాగి పాత్రలో ఒక రాత్రంతా లేదా సుమారుగా 12 గంటల పాటు నీళ్లను నిల్వ ఉంచితే ఆ నీటిలోకి రాగి అణువులు చేరుతాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. అలాగే ఆ నీటికి చెందిన ఆల్కలైన్ స్వభావం పెరుగుతుంది. అలాంటి నీళ్లను తాగితే మన శరీర పీహెచ్ విలువ సమ స్థాయిలో ఉంటుంది. దీంతో రోగాలు రాకుండా రక్షించుకోవచ్చు.

### రోగ నిరోధక శక్తికి..

రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో రోగాలు రాకుండా చూసుకోవచ్చు. రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచడం వల్ల ఆ నీళ్లలోకి చేరే రాగి అణువులు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ నీరు జీర్ణక్రియను కూడా మెరుగు పరుస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. రాగి పాత్రలో ఉంచిన నీళ్లను సేవించడం వల్ల శరీరానికి రాగి సమృద్ధిగా లభిస్తుంది. ఇది అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది. రాగి పాత్రలోని నీళ్లను తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి కాంతివంతంగా తయారవుతుంది. చర్మం తేమగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు.

### మెటబాలిజం..

రాగి పాత్రలో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను ఉదయం తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చువుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాగి నీళ్లను సేవించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాగి పాత్రలో ఉంచి నీళు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నిర్మూలిస్తాయి. దీంతో రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటాము.



### సూచనలు తప్పనిసరి..

రాగి పాత్రలోని నీటిని తాగడం శ్రేయస్కరమే అయినప్పటికీ రాగి పాత్రలను తరచూ శుభ్రం చేస్తుండాలి. లేదంటే పాత్రలో అడుగు భాగంలో నాచులా పేరుకుపోతుంది. అలాంటి నీళ్లను తాగితే వ్యాధులు వస్తాయి. కనుక రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచి తాగాలనుకునే వారు కచ్చితంగా ఈ సూచనను పాటించాలి. కొందరికి రాగి నీళ్లను సేవిస్తే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు ఈ నీళ్లను తాగకూడదు.

# మండుటెండలకు.. సహజ సిద్ధమైన పానీయాలతో ఆరోగ్యానికి ఎంతోమేలు..

మార్చి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటలు అయ్యిందంటే ప్రజలు ఎండలను తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇబ్రహీంపట్నం,మార్చి 15 : మార్చి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9 గంటలు అయ్యిందంటే ప్రజలు ఎండలను తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రతాపానికి బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ప్రకృతి సహజసిద్దంగా లభించే కొన్ని రకాల పానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రకృతిలో సహజంసిద్ధంగా లభించే కొబ్బరి బొండం, చెరకురసం, వివిధ రకాల పండ్ల రసాలు తీసుకోవటం ద్వారా ఆరోగ్యానికి ఎంతో ఉపశమనంగా ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగా నేనీటిశాతం ఎక్కువగా లభించే కీరదోసతో ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నందున ప్రజలు శీతల పానీయాలపై మొగ్గు చూపకుండా చెరకురసం, నిమ్మరసం, కొబ్బరిబోండాంతో పాటు ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వాటిని తీసుకోవటం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



### పోషకాల గని కొబ్బరి బోండాం

ఎండాకాలంలో కొబ్బరిబోండాన్ని అమృత బాండంగా చెప్పుకోవచ్చు. కల్తీలేని కొబ్బరినీటిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఎండాకాలంలో వేసవి తాపం నుంచి తక్షణ ఉపశమనం పొందాలన్న, అలసట నుంచి తక్షణ శక్తిని పొందాలన్న తప్పనిసరి కొబ్బరినీళ్లు తాగాల్సిందే. మనిషి, అనారోగ్యానికి గురైతే గ్లూకోజ్ ఎక్కిస్తారు. గ్లూకోజ్‌లో ఉండే పోషకాలకంటే అధికంగా కొబ్బరిబోండంలో లభిస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పోషక పదారాలతో పాటు మనిషి శరీరంలో రోగ నిరోదక శక్తి పెరుగుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణం కొబ్బరి నీళ్లలో ఉంటాయి. కడుపులో అప్పుడ ప్పుడు వచ్చే మంటలను తగ్గించడానికి టానిక్‌లా పనిచేస్తుంది. మనిషి శరీరంలో లవ ణాల శాతాన్ని పెంచడానికి కూడా ఈ నీళ్లు ఎంతో ఉపయోగపడుతాయి. కొబ్బరి బోండం కల్తీ చేయడానికి అవకాశంలేదు. కొబ్బరినీళ్లను ఎప్పుడైనా ఎవరైనా తాగవచ్చునని డాక్టర్లు సూచిస్తున్నారు. కొబ్బరిబోండంలో సోడియం, పొటాషియం, కాల్షియం, పాస్పరస్, ఐరన్, సల్ఫర్, క్లోరైడ్, ప్రోటీన్స్, ఇతర ఖనిజాలు పుష్కలంగానే ఉంటాయి. పాలలోని ప్రోటీన్ల కంటే అధికశాతం కొబ్బరి నీళ్లో ఎక్కువగా ఉంటాయని శరీరంలో లవణాలశాతం పడిపోయినప్పుడు కొబ్బరినీళ్లు తాగినప్పుడు లవణాల శాతం పెరిగే అవకాశం ఉంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. మూత్రపిండాల సమస్య ఉంటే కొంత మేరకు తగ్గించి శరీరానికి చల్లదనం ఇస్తుంది. మార్కెట్‌లో దొరికే వివిధ రసాయనలతో తయారు చేసిన చల్లని పానియాలకంటే వందరెట్లు ఆరోగ్యం పంచే కొబ్బరిబోండం మేలని అంటున్నారు.

### దివ్యౌషధం చెరుకు రసం

కల్తీలేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరిబోండం ఒకటికాగా, రెండోది చెరుకురసం. అనాధిగా వస్తున్న చెరుకు రసాన్ని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో దీని విక్రయాలు జోరుగా సాగుతుంటాయి. ప్రస్తుతం పల్లె, పట్టణం తేడాలేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర అందుబాటులో ఉండి, ఆరోగ్యాన్ని ఇచ్చే చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగాఉన్నాయని, మండుటెండల నుంచి ఉపశమనంపొందేందుకు చెరుకు రసం ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు అంటున్నారు. చెరుకురసం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ పెరగడంతో పాటు ఎలాంటి వ్యాదులు దరిచేరవని ప్రతి ఒక్కరుక్రమంగా చెరుకు రసాన్ని తీసుకోవాలి.

# సబ్జా గింజలను నీటిలో నానబెట్టి తినండి.. చెప్పలేనన్ని లాభాలను పొందవచ్చు..

వేసవి కాలంలో మనం సహజంగానే చల్లని మార్గాల వైపు పరుగులు పెడుతుంటాం. ఎండలో తిరుగుతుంటే లస్సీ, ఫలాదా వంటివి తాగుతాం. అయితే వీటిల్లో వేసే చిన్నపాటి గింజలను మీరు గమనించే ఉంటారు వేసవి కాలంలో మనం సహజంగానే చల్లని మార్గాల వైపు పరుగులు పెడుతుంటాం. ఎండలో తిరుగుతుంటే లస్సీ, ఫలాదా వంటివి తాగుతాం. అయితే వీటిల్లో వేసే చిన్నపాటి గింజలను మీరు గమనించే ఉంటారు. వాటినే సబ్జా గింజలు అంటారు. ఇలాంటి చల్లని పానీయాల్లో ఈ గింజలను ఎక్కువగా వేస్తుంటారు. ఎందుకంటే ఇవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి నీటిలో నానితే మెత్తని జెల్ లాంటి పదార్థంలా మారుతాయి. ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. సబ్జా గింజలను ఎక్కువగా పానీయాలు లేదా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. సబ్జా గింజలను తినడం వల్ల ఆకలి అదుపులో ఉంటుంది. బరువు తగ్గేందుకు ఈ గింజలు సహాయం చేస్తాయి.



### జీర్ణ సమస్యలకు చెక్..

సబ్జా గింజలను ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని నీటిలో సుమారు 4 గంటలపాటు నానబెట్టాలి. తరువాత వాటిని నేరుగా తినవచ్చు లేదా మజ్జిగలో కలిపి తీసుకోవచ్చు. మీరు తినే పండ్ల ముక్కలపై చల్లి కూడా తినవచ్చు. నబ్జా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. సబ్జా గింజలను నానబెట్టి జ్యూస్‌లలో కలిపి కూడా తాగవచ్చు. అంత సమయం లేదనుకుంటే నీటిలో 10 నిమిషాలు అయినా నానబెట్టాలి. తరువాత ఆ నీళ్లను సేవించాలి.ఇలా చేస్తే ఆకలి త్వరగా నియంత్రణలోకి వస్తుంది.జంక్ ఫుడ్ తినకుండా ఉంటారు దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

### వ్యర్థాలు బయటకు..

సబ్జా గింజలను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. ఈ గింజల్లో అల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. చర్మానికి సహజసిద్ధ మైన నిగారింపు వస్తుంది. సబ్జా గింజలను తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా ఈ గింజలు రక్షిస్తాయి. ఈ గింజలను ఆహారంగా తింటే వినికిడి సంబంధిత సమస్యలు కూడా తగ్గుతాయి. చెవుల్లో ఉండే నొప్పి తగ్గిపోతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.

### వేడి తగ్గుతుంది..

వేసవిలో సబ్జా గింజలు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి శరీరంలోని వేడిని తగ్గిస్తాయి. శరీరం చల్లగా ఉండేలా చేస్తాయి. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎండ దెబ్బ బారిన పడకుండా ఉంటారు. డీహైడ్రేషన్ సమస్య రాకుండా చూసుకోవచ్చు. ఈ గింజలను తినడం వల్ల చెమటకాయల సమస్య సైతం తగ్గుతుంది. సబ్జా గింజలను నీటిలో నానబెట్టి కాస్త చక్కెర కలిపి తినవచ్చు. లేదా కొబ్బరి నీటిలోనూ కలిపి తాగవచ్చు. పైనాపిల్, యాపిల్, ద్రాక్ష వంటి పండ్ల రసాల్లోనూ ఈ గింజలను వేసి కలిపి తాగవచ్చు. దీంతో వడదెబ్బ రాకుండా రక్షిస్తాయి. ఈ గింజలను ధనియాల రసంతో సేవిస్తే జ్వరం తగ్గుతుంది. అధిక బరువు తగ్గాలనుకునే వారు రోజూ సబ్జా గింజలను తింటుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ గింజలతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# హర్మన్‌ప్రీత్ సేనకు బీసీసీఐ భారీ నజరానా






ముంబై: ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను సాధించిన సుదీర్ఘ భారత క్రికెట్ చరిత్రలో సువర్ణధ్యాయం లిఖించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ జట్టు బీసీసీ భారీ నజరానా ప్రకటించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించిన టీమ్ఇండియాకు రూ.51 కోట్లు ప్రకటించింది. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.దశాబ్దాలుగా ఊరిస్తున్న ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌ను స్వదేశంలో భారత జట్టు సగర్వంగా ముద్దాడింది. ఆదివారం సుమారు 40వేల మంది అభిమానుల సమక్షంలో నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని ఉమెన్ ఇన్ బ్లూ.. దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో మట్టికరిపించి కొత్త చరిత్ర సృష్టించింది. భారత్ నిర్దేశించిన భారీ ఛేదనలో సౌతాఫ్రికా.. 45.3 ఓవర్లలో 246 పరుగుల వద్దే ఆగిపోయి తొలి కప్పు కలకు దూరమైంది. ఛేదనలో సారథి లారా వోల్వార్డ్ (98 బంతుల్లో 101, 11 ఫోర్లు, 1 సిక్స్) బ్యాక్ టు బ్యాక్ శతకంతో కదం తొక్కినా మిగిలిన బ్యాటర్లు విఫలమవడం ఆ జట్టును దెబ్బతీసింది. బ్యాట్‌తో మెరిసిన దీప్తి.. బంతితోనూ (5/39) కీలక వికెట్లు తీసి సఫారీల నడ్డి విరిచింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు సాధించింది. షెఫాలీ వర్మ (78 బంతుల్లో 87, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) సాధికారిక ఇన్నింగ్స్‌కు తోడు దీప్తి (58 బంతుల్లో 58, 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (58 బంతుల్లో 45, 8 ఫోర్లు) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షెఫాలీకి దక్కగా టోర్నీలో 215 రన్స్, 22 వికెట్లతో సత్తాచాటిన దీప్తి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా ఎంపికైంది.ప్రైజ్‌మనీ ఎవరికెంతంటే?విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు 44 లక్షల 80 వేల డాలర్లు (రూ.39కోట్ల 80లక్షలు), రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా జట్టుకు 22లక్షల 40వేల డాలర్లు (రూ.19కోట్ల 90లక్షలు) లభించాయి. సెమీఫైనల్‌లో ఓడిపోయిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లకు 11 లక్షల 20 వేల డాలర్ల (రూ.9కోట్ల 94లక్షలు) చొప్పున లభించాయి. ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన శ్రీలంక, న్యూజిలాండ్ జట్లకు 7 లక్షల డాలర్ల (రూ.6కోట్ల 21లక్షలు) చొప్పున ఏడు, ఎనిమిదో స్థానాల్లో నిలిచిన బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లకు 2 లక్షల 80 వేల డాలర్ల (రూ.2కోట్ల 48లక్షలు) చొప్పున లభిం చాయి. అదేవిధంగా ప్రపంచకప్‌లో ఆడిన ఎనిమిది జట్లకు గ్యారంటీ మనీ కింద 2లక్షల 50వేల డాలర్ల (రూ.2 కోట్ల 22లక్షలు) చొప్పున దక్కాయి. లీగ్ దశలో సాధించిన ఒక్కో విజయానికి ఆయా జట్లకు 34వేల 314డాలర్ల (రూ.30లక్షల 47వేలు) చొప్పున లభించాయి.

# బ్యాంకు లాకర్‌లో ఎంత బంగారం పెట్టొచ్చు



ప్రజలు తరచుగా నగలు నిల్వ చేయడానికి బ్యాంకు లాకర్లను ఉపయోగిస్తారు. ఇంట్లో దొంగతనం జరిగే ప్రమాదం ఉన్నందున, నగలు లాకర్‌లో సురక్షితంగా ఉంటాయని అక్కడ పెడతారు. అవసరమైనప్పుడు మీరు మీ నగలను తీసుకోవచ్చు. లాకర్ వాడుకున్నందుకు బ్యాంకు చిన్న మొత్తంలో రుసుము వసూలు చేస్తుంది. దాని భద్రతకు కూడా బాధ్యత వహిస్తుంది. కాబట్టి బంగారు లాకర్లకు సంబంధించిన నిర్దిష్ట నియమాలు ఏమిటి? మీరు లాకర్‌లో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చు? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం మీరు ఇంట్లో ఎంత బంగారం ఉంచుకోవచ్చనే దానిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. వివాహిత స్త్రీ 500 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. పెళ్లికాని స్త్రీలకు ఈ పరిమితి 250 గ్రాములు. పురుషులకు ఈ పరిమితి 100 గ్రాములు మాత్రమే. అంటే వివాహిత జంట ఒకే ఇంట్లో నివసిస్తుంటే వారు 600 గ్రాముల వరకు బంగారం (భర్త 100 గ్రాములు o భార్య 500 గ్రాములు) ఉంచుకోవచ్చు. పన్ను ఎగవేత, అక్రమ బంగారం నిల్వలను నిరోధించడానికి ఈ నియమాలు రూపొందించారు. ప్రస్తుతం బ్యాంకు లాకర్లలో బంగారాన్ని నిల్వ చేయడానికి ఎటువంటి పరిమితిని నిర్ణయించలేదు, అంటే వినియోగదా రులు లాకర్‌లో తమకు కావలసినంత బంగారాన్ని ఉంచుకోవచ్చు. అయితే లాకర్‌లో నిల్వ చేసిన బంగారం చట్టబద్ధంగా కొనుగోలు చేయబడిందా లేదా అని బ్యాంక్ తనిఖీ చేయవచ్చు. దీని కోసం బిల్లు లేదా కొనుగోలు రుజువు అవసరం. దీనితో పాటు చట్టవిరుద్ధంగా ఏదైనా ఉంచబడిందని అనుమానం ఉంటే తప్ప, మీ లాకర్‌లో ఏముందో బ్యాంక్ విచారించదు.దీపావళి తర్వాత బ్యాంకింగ్ నియమాలు మారాయి. ఇప్పుడు లాకర్ బుక్ చేసుకునేటప్పుడు మీరు బ్యాంకుకు ప్రాధాన్యత జాబితాను అందించాలి. లాకర్ హోల్డర్ మరణించిన తర్వాత లాకర్‌ను తెరిచే హక్కు ఎవరికి ఉంటుందో ఈ పత్రం స్పష్టంగా తెలియజేస్తుంది. కుటుంబం మధ్య వివాదాలు, చట్టపరమైన సమస్యలను నివారించడం ఈ నియమం ఉద్దేశ్యం. గతంలో లాకర్ యజమాని మరణించిన తర్వాత కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తేవి, కానీ ఇప్పుడు జాబితాలో మొదటి వ్యక్తి లాకర్‌కు అర్హులు అవుతారు. అతను లేకపోతే, జాబితాలోని రెండవ పేరుకు అవకాశం ఇవ్వబడుతుంది.

# మళ్లీ పుంజుకుంటున్న బంగారం, వెండి ధరలు



గత రెండు వారాలుగా బంగారం ధరలు భారీగా పడిపోతూ వచ్చాయి. కానీ గత రెండ్రోజులుగా పసిడి మళ్లీ పరుగులు ప్రారంభించింది. దీంతో గత రెండ్రోజుల్లో బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. ఆదివారం బంగారం ధరలు కాస్తా నికడగానే ఉన్నా.. సోమవారం మాత్రం స్వల్పంగా పెరిగాయి. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 1,23,190 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది. అయితే ఈ ధరలు ఉదయం 10 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఇక బంగారంతో పాటు వెండి కూడా పరుగులు పెడుతుంది. సోమవారం ఉదయం 10 గంటలకు దేశీయ మార్కెట్‌లో కేజీ బంగారం ధర రూ. 1,54,000గా కొనసాగుతోంది.దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లోని బంగారం, వెండి ధరలహైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.విజయవా డలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,320 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,030 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,820 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,13,500 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,170 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,12,900 వద్ద కొనసాగుతోంది.తెలుగు రాష్ట్రాల్లో వెండి ధరలుఇక వెండి విషయానికొస్తే కిలో వెండి ధర రూ.1,54,000 వద్ద కొనసాగుతోంది.మీరు బంగారం కొనాలనుకుంటే ఇది మంచి సమయే అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరో విషయం ఏమిటంటే మీరు బంగారం కొనే ముందు దాని స్వచ్ఛతను చెక్ చేయడం చాలా ముఖ్యం. మీరు బంగారం స్వచ్ఛమైనదా కాదా అనేది దాని హాల్‌మార్క్ నెంబర్‌పై ఆధారపడి ఉం టుంది. 24 క్యారెట్ బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌పై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. దీన్ని బట్టి మీరు బంగారు స్వచ్ఛతను అంచనా వేయచ్చు.

# దశాబ్దాల కల సాకారం




భారత మహిళల జట్టు చిరకాల స్వప్నం సాకారమైంది. దశాబ్దాలుగా ఊరిస్తున్న వన్డే ప్రపంచ కప్‌ను ఒడిసిపట్టేసింది. రెండుసార్లు ఫైనల్లో ఎదురైన పరాభవాన్ని దిగమింగిన భారత జట్టు మూడో ప్రయత్నంలో జగజ్జేతగా అవతరించింది. ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాను ఆలౌట్ చేసి.. వన్డే వరల్డ్ కప్‌లో కొత్త ఛాంపియన్‌గా ఆవిర్భవించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆనందానికి అవధుల్లేవు. లెజెండ్ కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ తర్వాత భారత్‌కు వన్డే వరల్డ్ కప్ అందించిన మూడో కెప్టెన్‌గా చరిత్ర లిఖిచింది హర్మన్‌ప్రీత్.భారత మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వన్డే వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. 2005, 2017లో మిథాలీ రాజ్ బృందం చేజారిన ప్రపంచకప్‌ను సొంతగడ్డపై పట్టేసింది హర్మన్‌ప్రీత్ కౌర్. డీవై పాటిల్ మైదానంలో ఓపెనర్ షఫాలీ వర్మ(87 : 2-36), దీప్తి శర్మ(58 : 5-39)లు ఆల్‌రౌండ్ షోతో భారత్ మొట్టమొదటిసారి ఛాంపియన్‌గా అవతరించగా.. తొలిసారి ఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా కప్ కల చెదిరింది. బ్యాట్‌తో, బంతితో సఫారీలను దెబ్బతీసిన షఫాలీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.అమన్‌జోత్ మెరుపు త్రోభారత్ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా ఆరంభంలో గొప్పగా ఆడి దీటుగా బదులిచ్చేలా కనిపించింది. ఓపెనర్లు తంజిమ్ బ్రిట్స్(23), లారా వొల్వార్డ్ (101)లు తొలి వికెట్‌కు 51 రన్స్ జోడించారు. అయితే.. అమన్‌జోత్ కౌర్ మెరుపు త్రోతో బ్రిట్స్ రనౌట్ అయింది. ఆ కాసేపటికే అనెకే బాష్‌ను శ్రీచరణి ఎల్బీగా వెనక్కి పంపింది. ఆ తర్వాత సునే లుస్ (25), లారా కీలక భాగస్వామ్యంతో భారత బౌలర్లను విసిగించారు.ఈ జోడీని విడదీసేందుకు బంతిని పార్ట్ టైమ్ స్పిన్నర్ షఫాలీకి అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫలితం రాబట్టింది. లుస్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపిన షఫాలీ.. ఆ తర్వాతి ఓవర్లో డేంజరస్ మరిజానే కాప్(4)ను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. లెగ్ సైడ్ పడిన బంతిని మరిజానే లెగ్ సైడ్ ఆడాలనుకుంది. కానీ, వికెట్ కీపర్ రీచా సూపర్ క్యాచ్ అందుకోవడంతో సఫారీల నాలుగో వికెట్ పడింది. జఫ్తాను ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ అందించింది. అయితే.. రాధా యదవ్ వేసిన ఓవర్లో నో బాల్‌కు డెర్క్‌సెన్ (35) రెండు సిక్సర్లు బాదగా.. 13 రన్స్ వచ్చాయి.సగం వికెట్లు పడినా కూడా కెప్టెన్ లారాకు తోడుగా డెర్క్‌సన్ దంచేస్తుండగా సఫారీలకు గెలుపుపై ఆశలు చిగురించాయి. కానీ డెర్క్‌సన్‌నుబౌల్డ్ చేసిన దీప్తి.. సెంచరీ బాదిన లారాను వెనక్కి పంపి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పింది. అదే ఊపులో ట్రయాన్(9)ను ఎల్బీగా ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ ఖాతాలో వేసుకుంది. ఖాక రనౌట్ కాగా .. డేంజరస్ డీక్లెర్క్(18) క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతంగా అందుకుంది. దాంతో. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ముగియగా.. మూడోసారి ఫైనల్లో విజేతగా అవతరించింది టీమిండియా.అర్థ శతకాలతో మెరిసిన షఫాలీ, దీప్తివర్షం అంతరాయం కారణంగా గంటన్నర టాస్ ఆలస్యమైన మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ(87), దీప్తి శర్మ(58)లు అర్ధ శతకాలతో కదం తొక్కగా ఫైనల్ చరిత్రలోనే రికార్డు పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యంతో శు భారంభం ఇచ్చినా మిడిలార్డర్ వైఫల్యంతో 300 మార్క్ అందుకోలేకపోయింది. చివరి పది ఓవర్లో 69 రన్స్ మాత్రమే రావడంతో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేయగలిగింది.

# జస్ట్ రూ.25 వేల పెట్టుబడితో మీ లైఫ్ సెట్ అయ్యే సూపర్ బిజినెస్ ఐడియా



చాలీచాలని జీతంతో ఒకరి కింద ఉద్యోగం చేసే బదులు చిన్నదో పెద్దదో ఏదో ఒక వ్యాపారం చేయాలని చాలా మందికి ఉంటుంది. కానీ పెట్టుబడి లేకనో లేక సరైన బిజినెస్ ఐడియా తట్టకనో ఆగిపోతుంటారు. అలాంటి వారు తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో ప్రారంభించే కొన్ని బిజినెస్‌లు ఉన్నాయి. అతి తక్కువ పెట్టుబడితో మంచి బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసు మ్యూచువల్ ఫండ్‌లు ప్రస్తుతం ప్రజాదరణ పొందిన పెట్టుబడి రూపం. బంగారం, వెండి ధర ఆకాశాన్నంటుతున్నప్పుడు, ప్రతి నెలా ఒక నిర్దిష్ట మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు లక్షాధికారి కావాలనే మీ కలను నెరవేర్చుకోవ చ్చు. ఈ గణితం మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. భవిష్యత్తులో మీరు లక్షాధికారి కావాలనుకుంటే (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. ద్వారా మీరు ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టడం ద్వారా పెద్ద నిధిని సృష్టించవచ్చు.కునే ప్రయత్నం చేద్దాం.. ఏ బిజినెస్ స్టార్ట్ చేయాలన్నా.. ఒక మంచి ప్లానింగ్ స్ట్రాటజీ మార్కెట్ పట్ల అవగాహన అనేది చాలా ముఖ్య మని చెప్పవచ్చు. ముఖ్యంగా ఒక బిజినెస్ మీరు ప్రారం భించినట్లయితే ఆ బిజినెస్ లోని లోతుపాతులన్నీ కూడా మీరు తెలుసు కుని ఉండాలి.ఆ తర్వాతనే మీరు ఆ రంగంలో పై చేయి సాధించవచ్చు. అలాగే ఏ రంగంలో అయితే మీకు అవసరం ఎక్కువగా ఉందో కస్టమర్లకు మీరు ఆ సేవలను అందించినట్లయితే చక్కగా ఆ బిజినెస్ లో రాణించే అవకాశం ఉంటుంది. అలాంటిదే కారు వాషింగ్ బిజినెస్. ఈ మధ్యకాలంలో కారు వాషింగ్ అనేది ప్రతి ఒక్కరు చేయించుకుంటు న్నారు. నిజానికి ఫెస్టివల్ సమయంలో కార్ వాషింగ్ అనేది ఒక పెద్ద తలకాయ నొప్పి అని చెప్పవచ్చు ఎందుకంటే ఫెస్టివల్ సమయంలో పెద్ద ఎత్తున కార్ వాషింగ్ కు డిమాండ్ ఉంటుంది. చాలీచాలని జీతంతో ఉద్యోగం చేసే బదులు, తక్కువ పెట్టుబడితో సొంత వ్యాపారం ప్రారంభించాలని చూస్తున్నారా? ఇంటి వద్దే మొబైల్ కారు వాషింగ్ వ్యాపారం ఒక అద్భుతమైన అవకాశం. తక్కువ ఖర్చుతో ప్రారంభించి, ఫెస్టివల్స్ వంటి సమయాల్లో అధిక డిమాండ్ ఉన్న ఈ వ్యాపారం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు.కార్ వాషింగ్ సెంటర్లలో కార్లలో వాషింగ్ కు చాలా డిమాండ్ ఉంటుంది. రోజుల తరబడి వెయిటింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే మీరు ఒక మంచి వ్యాపార అవకాశంగా మార్చుకునే వీలు ఉంది.కార్ వాషింగ్ ఎట్ హోంతో మంచి ఆదాయం పొందవచ్చు. దీని కోసం ప్రత్యేకంగా ఒక షాప్ అవసరం లేదు. కార్ వాషింగ్ ఇంటి వద్ద చేయడానికి మీరు హ్యాండి కార్ వాషర్ పంప్ సెట్ కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ హ్యాండ్ కార్ వాషింగ్ మెషిన్ ధర రూ.25 వేల నుంచి ప్రారంభం అవుతుంది. మీరు ఇంటి వద్దనే కార్ వాషింగ్ చేస్తామని సోషల్ మీడియా ద్వారా కానీ పాంప్లెట్ ల ద్వారా గాని ప్రచారం చేసినట్లయితే, కస్టమర్లు మీకు ఫోన్ చేసి ఇంటికి వినిపించుకొని కారు వాషింగ్ చేయించుకుంటారు. తద్వారా మీరు పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించుకోవచ్చు.

# భారత్ 'ఏ' గెలుపు మెరిసిన పంత్



బెంగళూరు: కాలిగాయం నుంచి కోలుకున్నాక మళ్లీ బ్యాట్ పట్టిన వికెట్ కీపర్ రిషభ్ పంత్ (90) తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. పంత్‌తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు మెరవడంతో దక్షిణాఫ్రికా 'ఏ'తో జరిగిన అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు విజయం సాధించింది.రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 275 పరుగుల ఛేదనలో భాగంగా నాలుగో రోజు భారత విజయానికి 156 రన్స్ అవసరమవగా.. పంత్‌కు అండగా బదోని (34), అన్షుల్ కంబోజ్ (37లి), తనుష్ కొటియాన్ (23), మానవ్ సుతార్ (20లి) రాణించి జట్టును గెలిపించారు.భారత్ 'ఏ' గెలుపుమెరిసిన పంత్‌బెంగళూరు: కాలిగాయం నుంచి కోలుకున్నాక మళ్లీ బ్యాట్ పట్టిన వికెట్ కీపర్ రిషభ్ పంత్ (90) తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. పంత్‌తో పాటు లోయరార్డర్ బ్యాటర్లు మెరవడంతో దక్షిణాఫ్రికా 'ఏ'తో జరిగిన అనధికారిక టెస్టులో భారత 'ఏ' జట్టు విజయం సాధించింది.రెండో ఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా నిర్దేశించిన 275 పరుగుల ఛేదనలో భాగంగా నాలుగో రోజు భారత విజయానికి 156 రన్స్ అవసరమవగా.. పంత్‌కు అండగా బదోని (34), అన్షుల్ కంబోజ్ (37లి), తనుష్ కొటియాన్ (23), మానవ్ సుతార్ (20లి) రాణించి జట్టును గెలిపించారు.

# ముగ్గురు భామలతో నాగ్ రొమాన్స్



టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ఆయన్నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. 99వ సినిమాగా వచ్చిన నా సామిరంగ మంచి హిట్ అవడంతో అక్కినేని ఫ్యాన్స్ కు నాగ్ 100వ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ల్యాండ్ మార్క్ మూవీని చాలా భారీగా ప్లాన్ చేయాలని నాగ్ కూడా చాలానే ప్రయత్నాలు చేశారు. కుబేర, కూలితో మంచి సక్సెస్‌లు.. అందులో భాగంగానే ఎంతో మంది డైరెక్టర్లు చెప్పిన కథలను విన్నారు. కానీ నాగ్ ను మెప్పించే కథలు రాకపోవడంతో ఆయన వేరే దారిలోకి వెళ్లి ఇతర హీరోలు నటించే సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు. అలా చేసిన సినిమాలే కుబేర, కూలీ. ఈ రెండు సినిమాలతో నటుడిగా మంచి సక్సెస్ అందుకున్న నాగ్ రీసెంట్ గానే తన 100వ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు. తమిళ డైరెక్టర్ తో నాగ్100వ సినిమా ఎంతో మంది డైరెక్టర్ల కథలను విన్న నాగార్జునకు తమిళ డైరెక్టర్ రా కార్తీక్ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లగా, ఈ మూవీ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని నాగ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది. మెయిన్ హీరోయిన్ గా టబు కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నారని తెలుస్తోంది. అందులో సీనియర్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తుండగా, రీసెంట్ గా సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. మూడో హీరోయిన్ గా ఓ ప్రముఖ హీరోయిన్ ను ఫిక్స్ చేయడానికి మేకర్స్ డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్ గానే ఈ మూవీకి సంబంధించిన ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తైనట్టు తెలుస్తోంది. మరి ముగ్గురు భామలతో నాగ్ ఈసారి ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి.



# కియారా చెప్పేసింది కాస్కోండిక!

అలనాటి అందాల బాలీవుడ్ తార మీనా కుమారి బయోపిక్ కి రంగం సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. సిద్దార్థ్ పి. మల్హోత్రా ఈ సినిమా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం స్టోరీ సహా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి ఈ ఏడాదిలోనే పట్టాలెక్కించడానికి రెడీ అవుతున్నారు. అయితే మీనా కుమారి పాత్రలో బాలీవుడ్ నుంచి ఏ నటి రంగంలోకి దిగుతుంది? అన్నది ఇంత వరకూ సరైన స్పష్టత లేదు. తొలుత కృతి సనన్ పేరు తెరపైకి వచ్చింది. అటుపై కియారా అద్వాణీ వెలుగులోకి వచ్చింది. కానీ అధికారికంగా ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోవడంతో నటి ఎవరు? అన్నది క్లారిటీ లేకుండా పోయింది. అటు మేకర్స్ గానీ..ఇటు నటీమణులు గానీ ఎవరూ స్పందించలేదు. తాజాగా ఈ ప్రచారంపై కియారా పూర్తి క్లారిటీ ఇచ్చేసింది. మీనా కుమారి పాత్రలో తానే నటిస్తున్నట్లు అధికారికంగా వెల్లడించింది. కమల్ ఔర్ మీనా టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో మీనా కుమారి భర్త కమల్ పాత్ర ఏ నటుడు పోషిస్తారు? అన్నది ఆసక్తికరం. ఇంత వరకూ ఆ పాత్రకు సంబంధించి ఎంపిక కూడా పూర్తి కాలేదు. ఆమె జీవితం తెరిచిన పుస్తకం: కొంత మంది యువ నటుల పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ పని మనిహా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి.అయితే ఈ సినిమా మాత్రం వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభించాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ లోగా మిగతా పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఒక్కసారి మీనా జీవితంలోకి వెళ్తే... బాలీవుడ్లో ట్రాజెడీ క్వీన్ మీనా కుమారి కి పేరు గాంచారు. వృత్తి, వ్యక్తిగత జీవితం తెరిచిన పుస్తకం లాంటింది. నటిగా ఎన్నో క్లాసిక్ హిట్స్ తో తనకంటూ బాలీవుడ్ చరిత్రలో కొన్ని పేజీలు రాసిపెట్టారు. జీవితాన్ని చిన్నాభిన్నం చేసిన కారణాలు: సాహిబ్ బివి ఔర్ గులాం–, –దిల్ ఏక్ మందిర్–, –ఫూల్ ఔర్ పత్తర్–, –పకీజా లాంటి చిత్రాలో అప్పట్లో మీనా కుమారి ఓ సంచలనం. సినిమాలు చేస్తున్నంత కాలం మీనా కుమారి బాలీవుడ్ లో ఓ మెరుపు. అలాగే ఆమె వ్యక్తిగత జీవితం ఎంతో విషాధకరమైంది. ప్రేమ, నిరాశ, మద్యపానం అనే అంశాలు మీనా కుమారి జీవితాన్ని చిన్నాభిన్నం చేసాయి. వృత్తి గత జీవితంలో ఎంత గొప్ప సక్సెస్ సాధించిందో వ్యక్తిగత జీవితంలో అంతకంతకు కోల్పోయింది.

# లక్ష మందితో గ్రాండ్ ఈవెంట్!

## నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29ఫస్ట్ లుక్ టీజర్ ,టైటిల్






ప్రస్తుతం దేశం మొత్తం చూపు దర్శక ధీరుడు రాజమౌళి ఇచ్చే అప్డేట్ పైనే ఉంది. రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుని హీరోగా పెట్టి పాన్ వరల్డ్ లో ఓ సినిమా చేస్తున్న సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ సినిమా అనౌన్స్ చేసి ఇన్ని రోజులైనా కూడా దీని నుంచి టైటిల్ కానీ హీరో ఫస్ట్ లుక్ కానీ అధికారికంగా రాలేదు.దాంతో మహేష్ బాబు అభిమానులు కాస్త నిరాశలో ఉన్న ఈ సమయంలో రాజమౌళి మహేష్ బాబు అభిమానుల్లో కొత్త జోష్ నింపబోతున్నారు. నవంబర్ 15న ఎస్ఎస్ఎంబి 29కి సంబంధించి ఫస్ట్ లుక్ టీజర్ తో పాటు టైటిల్ కూడా అనౌన్స్ చేయబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ రామోజీ ఫిలిం సిటీ లో ఈవెంట్ కి సంబంధించి సన్నాహాలు చేస్తున్నట్టు కూడా తెలుస్తోంది. ఫస్ట్ లుక్ టీజర్ లాంచ్ హైదరాబాదులో జరుగుతుందని, అలాగే అది జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుందని కూడా వార్తలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన గ్రాండ్ ఈవెంట్ ని రామోజీ ఫిలిం సిటీ లో చేయబోతున్నారట. ఈ ఎస్ఎస్ఎంబి 29 ఈవెంట్ కి దాదాపు లక్ష మంది హాజరు కావాలని ఓ పెద్ద ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీ వర్గాల్లో ఒక రూమర్ వినిపిస్తోంది. రామోజీ ఫిలిం సిటీ లో ఈ గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్ సందడి ఇప్పటికే నెలకొన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.. అలాగే జియో హాట్ స్టార్ లో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అక్కడున్న ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో హై ప్రొఫైల్ ఫిల్మ్ ఈవెంట్ల కోసం డిజిటల్ ఫ్లాట్ ఫారంలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అలా ఈ ఈవెంట్ కోసం కూడా రాజమౌళి డిజిటల్ ప్లాట్ఫారం ని ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఈవెంట్ ని ప్రత్యక్షంగా వీక్షించే వారితో పాటు ఆన్లైన్ వీక్షకుల్ని కూడా ఆకర్షించడం కోసం ఈ ఏర్పాట్లన్నీ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇలా డిజిటల్ వేదిక ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేయడంతో పాటు ఇలాంటి ఒక పెద్ద ఈవెంట్ ని పెడితే ఈ సినిమా ప్రేక్షకుల్లోకి బలంగా వెళ్తుంది అనే ఉద్దేశంతోనే రాజమౌళి ఈ ప్లాన్ చేసినట్టు సమాచారం.అలాగే ఈ ఈవెంట్లో హాలీవుడ్ డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్ లాంచ్ ఉంటుంది అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇక ఈ ఈవెంట్ లో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, రాజమౌళి, పృథ్వీరాజ్ సుకుమారన్ లతో పాటు చిత్ర యూనిట్ అందరూ హాజరవుతారని సమాచారం.

# శివగామిని కొత్త అవతార్‌కి మార్చిన వర్మ...!

రామ్ గోపాల్ వర్మ నుంచి సినిమా వస్తుందంటే ఒకప్పుడు ఉన్నంత ఉత్సాహం, ఆసక్తి ఇప్పుడు లేదు అని చెప్పక తప్పదు. ఆయన సినిమాల మేకింగ్ పై ఆసక్తి తగ్గించడం వల్లే ప్రేక్షకులు ఆయన సినిమాల పట్ల ఆసక్తి తగ్గించారు అనేది చాలా మంది అభిప్రాయం. వర్మ శ్రద్ధ పెట్టి సినిమాలు తీస్తే ఇప్పటికీ అద్భుతాలను ఆవిష్కరిస్తాడు అంటూ ఆయన అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. కానీ వర్మ ప్రతి సినిమాను సరదాగా ప్రకటిస్తున్నాడు, సీరియస్‌నెస్ లేకుండా రూపొందిస్తున్నాడు, లైట్ మోడ్ అన్నట్లుగా విడుదల చేస్తున్నాడు. దాంతో సినిమాలన్నీ కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోతున్నాయి. ఆయన మార్క్ ఎక్కడ కూడా కనిపించలేదు. ప్రస్తుతం రామ్ గోపాల్ వర్మ చేస్తున్న సినిమా ఏంటి అంటే చాలా తక్కువ మంది మాత్రమే చెప్పగలరు. చాలా మంది వర్మ మళ్లీ ఒక సినిమా తీస్తున్నాడా అన్నట్లుగానే మాట్లాడుతారు. వర్మ ఇప్పుడు పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాను రూపొందిస్తున్న విషయం తెల్సిందే. రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా... సాధారణంగా వర్మ ప్రతి సినిమాను కొన్ని నెలల గ్యాప్‌లోనే పూర్తి చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ రామ్ గోపాల్ వర్మ తాజా చిత్రం పోలీస్ స్టేషన్ మే భూత్ సినిమాకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. మనోజ్ బాజ్‌పాయి, జెనీలియా ముఖ్య పాత్రల్లో ఈ సినిమాను వర్మ ప్రకటించిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఏదో ఒక అప్‌డేట్‌ను వర్మ ఇచ్చి వార్తల్లో ఉంచే ప్రయత్నం చేస్తున్నాడు. కానీ జనాలు మాత్రం ఈ సినిమా సైతం వర్మ నుంచి వచ్చిన గత చిత్రాల మాదిరిగానే పేలవంగా ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఈ సినిమాను పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ కొందరు మాత్రం ఈ సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే విశ్వాసంను వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించబోతుందని వర్మ స్వయంగా ప్రకటించాడు.



# వందేళ్ల తర్వాత చూద్దాం...

## అభిమాని ప్రపోజల్‌కు రష్మిక ఫన్నీ రిప్లయ్



సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుగ్గా ఉండే ప్రముఖ నటి రష్మిక మందన్న, సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించారు. 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో భాగంగా ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన జవాబు ఇప్పుడు వైరల్‌గా మారింది."కాస్త తొందరగానే అడిగేస్తున్నా.. రాబోయే 400-500 ఏళ్ల పాటు నా వాలెంటైన్‌గా ఉంటారా?" అని ఓ నెటిజన్ రష్మికను ప్రశ్నించాడు. ఈ ఊహించని ప్రపోజల్‌కు రష్మిక అంతే చమత్కారంగా స్పందించారు. "ఈ 100 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇదే జన్మలో బతికి ఉంటే.. అప్పుడు తప్పకుండా ఉందాం" అంటూ నవ్వుతూ, హృదయం ఎమోజీని జోడించి సమాధానమిచ్చారు.ఇదే సెషన్‌లో తన తదుపరి చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవాల గురించి కూడా పంచుకున్నారు. "ఇతర సినిమాలతో పోలిస్తే 'ది గర్ల్‌ఫ్రెండ్' షూటింగ్ అనుభవం ఎలా ఉంది?" అని మరో నెటిజన్

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com